తీన్మార్
తెలుగు దినపత్రిక

# రాష్ట్రాలు.. సరిహద్దు రాజకీయం

కర్నాటక– మహా రాష్ట్ర మధ్య సరిహద్దు వివాదం రోజు రోజుకీ తీవ్రమవుతోంది. ఈ వివాదంలో ఎవరూ తక్కు వ కాదన్నట్టు రెండు రాష్ట్రాలు అసెంబ్లి%ం%ల్లో తీర్మానాలు చేస్తున్నాయి. ఈ రెండు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న బీజేపీ కేంద్ర నాయకత్వానికి ఇది పెద్ద తలనొప్పిలా తయారైంది. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఇరు రాష్ట్రా ల సీఎంలకు నచ్చజెప్పేందుకు చేసిన ప్రయత్నం ఫలించ లేదు. కర్నాటక అసెంబ్లి%ం%కి త్వరలో ఎన్నికలు జరగనున్న దృష్ట్యా సరిహద్దు వివాదాన్ని ఎన్నికల ప్రయోజనం కోసం ఉపయోగించుకోవాలని కర్నాటక అనుకుంటోంది. మహారాష్ట్ర అసెంబ్లి%ం% తీర్మానంలో బెల్గామ్, బీదర్, కార్వార్, నిప్పాణిలతో సహా మరాటీ మాట్లాడే ప్రజలున్న గ్రామాలన్నీ మహారాష్ట్రకే చెందుతాయని రాష్ట్రప్రభు త్వం స్పష్టం చేసింది. మహారాష్ట్రలో ఏక్‌నాథ్ షిండే నేతృ త్వంలోని చీలిక వర్గం, బీజేపీ కలసి సంకీర్ణ ప్రభుత్వాన్ని నడుపుతున్నాయి. ఈ విషయంలో ఏమాత్రం మెత్తబ డినా సహించేది లేదని షిండేని బీజేపీ హెచ్చరించింది. అలాగే, కర్నాటకలో బసవరాజ్ బొమ్మయ్ నేతృత్వం లోని బీజేపీ ప్రభుత్వం వచ్చే ఏడాది అసెంబ్లి%ం% ఎన్నికలను ఎదుర్కోనుంది. బసవరాజ్‌కి బలం లేదు. ఆయన పూర్తిగా తన గురువు, మాజీ ముఖ్యమంత్రి బీఎస్ యడి యూరప్పపై ఆధారపడి ఉన్నారు. తనను బలవంతంగా దింపేసి బసవరాజ్‌ని గ ద్దెనెక్కించినందుకు యడియూ రప్ప ఆగ్రహంతో రగిలిపోతున్నారు. ఈ తరుణంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఒత్తిళ్లతో సతమతమవు తున్నారు. మహారాష్ట్రలో శివసేన అధికారాన్ని కోల్పోవ డంతో బీజేపీపై పగ తీర్చుకోవడానికి ఈ సమస్యను ఒక అస్త్రంగా ఉ పయోగించుకోవాలనుకుంటోంది. శివసేన పార్టీ భాషా సంస్కృతుల పునాదులపై ఏర్పడింది. అక్కడ మరాటీకి అన్యాయం జరిగితే శివసేన ఉద్యమం ప్రారం భిస్తుంది. ఇప్పటికే ఏక్‌నాథ్ వర్గానికీ బీజేపీకీ మధ్య భాషా, సంస్కృతుల విషయమై కలహాలు చెలరేగుతోంది. షిండే వర్గం బీజేపీ ఒత్తిడికి లొంగి భాషాసంస్కృతుల విషయంలో రాజీ పడుతోందని శివసేన అధ్యక్షుడు ఉద్ధ వ్ థాకరే పలుసార్లు ఆరోపించారు. తాను ముఖ్యమం త్రిగా ఉన్నప్పుడు కూడా బీజేపీ ఈ విషయమై తనపై ఎన్నోసార్లు ఒత్తిడి తెచ్చిందని ఆయన ఆరోపించారు. బెల్గామ్ సరిహద్దు గ్రామాల విషయంలో శివసేన, గతం లో కాంగ్రెస్, నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) ఆనాటి యూపీఏ హయాంలోనూ, అంతకుముందు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనూ కేంద్రంపై ఒత్తిడి తె చ్చేవి. ఈ ప్రాంతాల మధ్య రగడ ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్న ప్పటి నుంచి కొనసాగుతున్నాయి. అయితే, బెల్గామ్‌కి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు శంకరానంద వం టి వారికి నచ్చజెప్పి ఇందిరాగాంధీ వివాదం పెరగకుం డా చేశారు. అసలు ఈ ప్రాంతాలన్నింటినీ కలిపి ఉత్తర కర్నాటక ప్రాంతాన్ని ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయాల ని అప్పట్లో ఉద్యమాలు నడిచాయి. రాష్ట్రాల పునర్వ్యవ స్థీకరణ సమయంలో నైజాంలోని మరాటీ మాట్లాడే వారిని మహారాష్ట్రలోనూ, కన్నడం మాట్లాడే వారిని కర్నాటకలోనూ కలిపారు. అలా కలపడంలో మరాటీ భాష గ్రామాలు కొన్ని కర్నాటకలో చేరాయన్నది మహ రాష్ట్రీయుల వాదన. మాజీ ముఖ్యమంత్రి, శివసేన అధ్య క్షుడు ఉద్ధవ్ థాకరే, ఏక్‌నాథ్ షిండేపై ప్రతీకారం తీర్చు కోవడానికి ఇదే మంచి అవకాశంగా భావిస్తున్నారు. బెల్గాం మునిసిపల్ కార్పొరేషన్ మరాటీ ప్రాంతాలను మహారాష్ట్రలో కలిపేయాలని తీర్మానం చేసినందుకు కర్నాటక ప్రభుత్వం చర్య తీసుకుందనీ, అలాంటి ధైర్యం మహారాష్ట్ర ప్రభుత్వానికి ఉందా అని ఉద్ధవ్ ఛాకరే షిండే ని సవాల్ చేశారు. మహారాష్ట్రలోనే కాకుండా గోవాలో కూడా మరాటీ ప్రాంతాలున్నాయనీ వాటిని కూడా మహారాష్ట్రలో కలపాలని అప్పట్లో తరచూ ఆందోళనలు జరుగుతూ ఉండేవి. ఇందుకోసమే గోవాలో మహారాష్ట్ర వాదీ గోమంతక్ పార్టీ ప్రత్యేకంగా ఏర్పడింది. అందువల్ల దేనిని కదిల్చినా ఇది పెద్ద వివాదామవుతుందని భావించి ఈ అన్ని ప్రాంతాల్లో తమ పార్టీయే అధికారంలో ఉండేది కనుక, పదవులిచ్చి వారిని సంతృప్తి పర్చేవారు. అప్పట్లో కూడా ఎన్నికల ముందే ఇలాంటి సరిహద్దు వివాదాలు తెరపైకి వచ్చేవి. బసవరాజ్ బొమ్మయ్‌ని గద్దె దింపడానికి కర్నాటకలో యెడియూరప్ప మాత్రమే కాకుండా మాజీ మంత్రి, బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ఈశ్వరప్ప తదిత రులు చాలా కాలంగా ప్రయత్నాలు చేస్తున్నారు. వీరంద రికీ మహారాష్ట్ర బీజేపీ నాయకులతో సంబంధాలున్నా యి. కన్నడం మాట్లాడే వారిని కర్నాటకలోనూ కలిపారు. అలా కలపడంలో మరాటీ భాష గ్రామాలు కొన్ని కర్నాటకలో చేరాయన్నది మహ రాష్ట్రీయుల వాదన. మాజీ ముఖ్యమంత్రి, శివసేన అధ్య క్షుడు ఉద్ధవ్ థాకరే, ఏక్‌నాథ్ షిండేపై ప్రతీకారం తీర్చు కోవడానికి ఇదే మంచి అవకాశంగా భావిస్తున్నారు. బెల్గాం మునిసిపల్ కార్పొరేషన్ మరాటీ ప్రాంతాలను మహారాష్ట్రలో కలిపేయాలని తీర్మానం చేసినందుకు కర్నాటక ప్రభుత్వం చర్య తీసుకుందనీ, అలాంటి ధైర్యం మహారాష్ట్ర ప్రభుత్వానికి ఉందా అని ఉద్ధవ్ ఛాకరే షిండే ని సవాల్ చేశారు. మహారాష్ట్రలోనే కాకుండా గోవాలో కూడా మరాటీ ప్రాంతాలున్నాయనీ వాటిని కూడా మహారాష్ట్రలో కలపాలని అప్పట్లో తరచూ ఆందోళనలు జరుగుతూ ఉండేవిబసవరాజ్ సర్కార్‌ని అస్థిర పర్చేందుకు బీజేపీలో ఒక వర్గం గట్టిగా పని చేస్తోంది. అయితే, యెడియూ రప్ప, ఈశ్వరప్ప తదితరులంతా లింగాయత్ సామాజిక వర్గానికి చెందినవారే. అందువల్ల ఇప్పుడు సరిహద్దు వివాదం అంతా పదవులు కోల్పోయిన నాయ కులు లేవనెత్తిందే తప్ప, మరొకటి కాదు. ప్రజల్లో ఉన్న అసం తృప్తిని ఎన్నికల ముందు రాజేసి రాజకీయ ప్రయో జనం పొందేందుకు రెండు రాష్ట్రాల్లో అసమ్మతివాదులు ప్రయత్నిస్తున్నారు.

# మంత్రి జగదీష్ రెడ్డి గెలుపు....అభివృద్ధికి మలుపు

**– అభివృద్ధి చేసేవారిని ఆశీర్వదించి గెలిపించాలి**

**– 46వ వార్డు ఇంచార్జి ఆంగోతు భావ్ సింగ్,డాక్టర్ రామ్మూర్తి యాదవ్**



సూర్యాపేట, నవంబర్ 17(తీన్మార్ న్యూస్): సూర్యాపేట శాసనస భ్యులు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి గెలుపు మరింత అభివృద్ధికి నాంది పలుకుతుందని జిల్లా బిఆర్ఎస్ నాయకులు, 46వ వార్డు ఇంచార్జ్ బావ్ సింగ్ ప్రముఖ వైద్యులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్ అన్నారు. మంత్రి జగదీష్ రెడ్డి గెలుపును కోరుతూ శుక్రవారం పట్టణంలోని 46వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించి డోర్ స్టిక్కర్లను అతికించి ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి చేసిన అభివృద్ధికి బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో గతంలో ఎన్నడు లేనివిధంగా మెడికల్ కళాశాల, 2 ట్యాంక్ బండ్లు,రోడ్ల విస్తరణ చేసిన ఘనత మంత్రి జగదీష్ రెడ్డికే దక్కుతుందన్నారు. మురికి నీటి నుంచి విముక్తి కల్పించి స్వచ్ఛమైన కృష్ణ జలాలను అందించిన ఘనత మంత్రికే దక్కిందన్నారు. ప్రజలు మేధావులు ఓటు వేసే ముందు ఒకటికి పది సార్లు ఆలోచించి కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధినీ ఆశీర్వదించాల న్నారు. పట్టణంతో పాటు నాలుగు మండలాల్లో భారీ మెజార్టీతో మంత్రి జగదీష్ రెడ్డి విజయం సాధిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, వార్డు టిఆర్ఎస్ నాయకులు, మద్దూరి సుధాకర్, పెండెం విజయ్, రంగారెడ్డి, రేపాల యాదగిరి, మేడి సాగర్, వెంకట్ రెడ్డి, సంధ్య, రజిని విజయలక్ష్మి, దేవేంద్ర చారి, పద్మ, సుందర్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల ప్రచారం



**– కాంగ్రెస్ కు ఓటేయాలంటూ కరపత్రాల పంపిణీ**

రాజపేట, నవంబర్ 17(తీన్మార్ న్యూస్): రాజపేట మండలంలో నిరుద్యోగులు యాత్ర పేరుతో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పే విధంగా కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కరపత్రాల పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుద్యోగులను మోసం చేశాడని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

**– కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంగర విష్ణు వర్ధన్ రెడ్డి సమక్షంలో చేరిన వివిధ పార్టీ ల నాయకులు**



ఇబ్రహీంపట్నం, నవంబర్ 17 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, మంచాల మండలం, ఆరుట్ల గ్రామంలో వివిధ పార్టీల కు చెందిన నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరుట్ల గ్రామ సర్పంచ్ కొంగర విష్ణు వర్ధన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కొంగర విష్ణు వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పార్టీలో చేరిన నాయకులకు పార్టీలో మంచి భవిష్యతు ఉంటుంది అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికాంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఇబ్రహీంట్నంలో విజయ ఢంకా మోగించేది మల్ రెడ్డి రంగారెడ్డే అన్నారు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి గెలుపే ధ్యేయంగా గడప గడపకు కు వెళ్ళి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రవేశ పెట్టే ఆరు గ్యారెంటీల పథకాల గురించి పూర్తి స్థాయిలో ప్రచారం చేస్తూ ప్రజలకు వివరించాలి అన్నారు. పార్టీలో చేరిన వారు మద్దెల గోపాల్, తుమ్మలురి రాజేందర్ రెడ్డి, లాలగిరి గణేష్, లోంగరి భాస్కర్, యండి ఇమ్రాన్, పొలమొని రాజు ముదిరాజ్, మిర్త పర్వతాలు, కోరే బాబు, నూకం లక్ష్మణ్, నూకం రాజు, మద్దెల శేఖర్ గౌడ్, అర్ల సత్తయ్య, బోయిని వెంకటేష్, జెర్కుల మోహన్, లాలగారి సికిందర్, లోంగారి పవన్, గజ్జి బాను ప్రకాష్ గౌడ్, మద్దెల నగేష్, తక్కెళ్ళ వినోద్ చేరారు. ఈ యొక్క కార్యక్రమంలో నాయకులు మండలం కిషన్ సెల్ అధ్యక్షుడు కావలి బుగ్గ రాములు ముదిరాజ్, గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల బాషా, గుడ్డిమల్ల చెంద్రయ్య, మాదగోని జంగయ్య గౌడ్, అంతటి రాజు గౌడ్, మర సురేష్, వస్పరి కుమార్, సతిరి ఎల్లేశ్, అంతటి కృష్ణ గౌడ్, పంబల శివ, లలగారి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేరు మున్సిపాలిటీలోని ఇంటింటి ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు





వనపర్తి టౌన్, నవంబర్ 17(తీన్మార్ న్యూస్): వనపర్తి నియోజకవర్గం, బిఆర్ఎస్ అభ్యర్థి నీళ్ల నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు పెబ్బేరు మున్సిపాలిటి ఐదవ వార్డులో బిఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో పథకాలను ప్రజలకు వివరించారు. తెలంగాణ వచ్చిన తర్వాత వనపర్తి నియోజకవర్గంలోని అనేక అభివృద్ధి పనులకు నోచుకుందని నిరంజన్ రెడ్డి ఎమ్మెల్యే అయినా నాలుగు సంవత్సరాలలోని వనపర్తిని అనేక విధాలుగా అభివృద్ధి చేశారని, జరగబోయే ఎన్నికల్లో నిరంజన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలంటూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోని ఐదవ వార్డు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పిలుపు- భారత రాష్ట్ర సమితి గెలుపు

**– ఉస్మానియా విద్యార్థులు రోడ్డు మీది కూలీ లాంటివారని కామెంట్ చేసిన రేవంత్ రెడ్డి**

**– అమరవీరుల చరిత్ర తెలియని నీచుడు రేవంత్ రెడ్డి**

**– ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నేత మారేడు ఈశ్వర్**




వనపర్తి టౌన్, నవంబర్ 17(తీన్మార్ న్యూస్): ఉమ్మడి మహబూబ్ నగర్ లోని 14 అసెంబ్లీ స్థానాల బిఆర్ఎస్ అభ్యర్థులకు సంపూర్ణమైన మద్దతు తెలియజేసిన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థినేత మారేడు ఈశ్వర్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు అడ్డమీది కూలులాంటి వాళ్ళని హాట్ కామెంట్ చేసిన రేవంత్ రెడ్డినీ, ఆయన వాక్యాలను తీవ్రంగా ఖండిస్తూ తెలంగాణ ఆకాంక్ష, తెలంగాణ ఉద్యమం, త్యాగాలు చేసిన అమరవీరుల చరిత్ర తెలియని నీచుడు, నైతిక విలువలను విస్మరించి రాజకీయాలు చేయాలనుకున్న రేవంత్ రెడ్డి, ఖబడ్దార్ ఉస్మానియా యూనివర్సిటీకి రండి మేము రాజకీయ నైతిక విలువలను ఉద్యమ పాఠాలను నీకు బోధిస్తామన్నారు. కాంగ్రెస్ వాళ్లకు అధికార దాహం తప్ప ప్రజల మీద, ప్రాంతం మీద, ఈ ప్రాంత బిడ్డల అభివృద్ధి మీద ఏ విధమైన స్పష్టమైనటువంటి ఆలోచన చేయడం లేదన్నారు. ఉ మ్మడి ఆంధ్రప్రదేశ్లో రాష్ట్రంలో ఆంధ్రవారు తెలంగాణ ప్రాంతం మీద దాడి చేస్తే ఇవాళ తెలంగాణ ప్రాంతానికి చెందిన వాళ్ళు తెలంగాణ ప్రాంతం పై దాడి చేయాలనుకోవడం బాధాకరం. యువత సరైన నిర్ణయం తీసుకొని ఈ ప్రాంత వ్యతిరేకులకు స్పష్టమైన బుద్ధి చెబుతారని ఆశిస్తున్నాను. కాంగ్రెస్ కి ఓటు వేస్తే, ఆగమవుతాం మన బ్రతుకులు చెదిరిపోతాయి. యువత ఆలోచించాలి. బిఆర్ఎస్ పార్టీ ఈ ప్రాంత ప్రజలకు, యువతకు, భరోసా భద్రత, రక్షణ, సామాజిక న్యాయం అందించగలరు. ఎడారి మాయమైన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఇవాళ తాగునీరు, సాగునీరు పుష్కలంగా లభించిందంటే మంత్రి నిరంజన్ రెడ్డి పాత్ర ఎంతో అమోఘమైనది. నేడు వనపర్తిని ఎడ్యుకేషన్ హబ్ గా మార్చబోతున్న సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నీ భారీమెజార్టీతో చట్టసభలకు పంపించవలసిందిగా వనపర్తి ప్రాంత ఓటర్ మహాశయులను సవినియంగా విన్నవించారు. ఈ కార్యక్రమలో ఓయూ విద్యార్థులు ఓంకార్, ప్రతాప్, సురేష, శంకర్, కురుమయ్య, స్వామి, రవీందర్, మల్లేష్, సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ బూతులు ఆకస్మిక తనిఖీ చేసిన డీసీపీ




**– రాజేష్ చంద్ర ఐపిఎస్**

రాజాపేట, నవంబర్ 17(తీన్మార్ న్యూస్): మండలంలోని పలు గ్రామాల్లో సమస్యఆత్మక పోలింగ్ స్టేషన్లను శుక్రవారం జిల్లా డిసిపి రాజేష్ చంద్ర ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండలం లోని రఘునాధపురం, చల్లూరు, రాజాపేట గ్రామాల్లోని పోలింగ్ స్టేషను పరిశీలించారు. ఈ సందర్భంగా వసతులు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట యాదగిరిగుట్ట సిఐ సురేందర్ రెడ్డి, రాజపేట ఎస్సై సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి బీఆర్ఎస్ ను గెలిపిద్దాం

**– తెలంగాణ అభివృద్ధిని ముందుకు నడిపిద్దాం**

**– కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను నమ్మొద్దు**

**– డబ్బులకు,నోట్ల కట్టలకు అమ్ముడుపోయే వాళ్ళం కాదు**

**– మేము గులాబీ జెండా సైనికులం**


**– కారు గుర్తుకే ఓటేద్దాం మంచిరెడ్డి కిషన్ రెడ్డిని గెలిపిద్దాం**

**– ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బొర్ర రమేష్**




ఇబ్రహీంపట్నం ప్రతినిధి, నవంబర్ 17(తీన్మార్ న్యూస్): దేశంలో ఎక్కడ లేని సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ జీవితాల్లో వెలుగులు నింపారని ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బొర్ర రమేష్ (టిల్లు) ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ (టిల్లు) మాట్లాడుతూ రైతుబంధు,రైతు బీమా, దళిత బంధు, బీసీ బంధు, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, అమ్మఒడి, ఆరోగ్యలక్ష్మి, గృహలక్ష్మి, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లాంటి పథకాలు అమలు చేస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తున్నదని తెలిపారు. కాంగ్రెస్ ఓట్ల రాజకీయం చేస్తున్నదని, అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అమలు చేయని పథకాలను తెలంగాణలో అమలు చేస్తామని అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని ప్రజలు ఇది గమనించాలని కోరారు. 6 గ్యారంటీలు కాదు 60 గ్యారంటీలు పెట్టినా చెయ్యికి ఓటు వేసే పరిస్థితి లేదని, ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే సంక్షేమ పథకాల అమలు సాధ్యమవుతుందని, ప్రజలు నమ్ముతున్నారని ఈ సందర్భంగా రమేష్ తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారం చేపట్టగానే గిరిజన బంధు, తెల్ల రేషన్ కార్డు గల ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందించడంతో పాటు ఐదు లక్షల రూపాయల బీమా సౌకర్యం అందుతుంది అన్నారు. 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తాము, ఆసరా పింఛన్లను ఐదువేలకు, వికలాంగుల పింఛన్లు 6000 రూపాయలకు పెంచుకుంటున్నామని, రైతు బీమా తరహాలో 59 ఏండ్లలోపు కుటుంబ యజమాని చనిపోతే కారణాలతో సంబంధం లేకుండా ఎల్ఐసి నుంచి 5 లక్షలను నేరుగా ఆ కుటుంబానికి అందుతుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మోస పూరిత మాటలు నమ్మి ఆగం కావద్దని వివరించారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని రమేష్ (టిల్లు) పిలుపునిచ్చారు.

# ఆలేరు మండలంలో బిఆర్ఎస్ కు భారీ షాక



ఆలేరు టౌన్, నవంబర్ 17(తీన్మార్ న్యూస్): ఆలేరు మండలంలోని గొలనుకొండ సర్పంచ్ లక్ష్మి, కొల్లూరు సర్పంచ్ కోటగిరి జయమ్మ, సారాజిపేట సర్పంచ్ బండ పద్మ, తూర్పు గూడెం సర్పంచ్ వంగాల శ్రీశైలం శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్లో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ ఆలేరులో కాంగ్రెస్ జెండా ఎగరవేసేందుకు బీర్ల ఐలయ్యను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రావుల ఆత్మీయపలకరింపు





వనపర్తి టౌన్, నవంబర్ 17(తీన్మార్ న్యూస్): ముస్లిం సోదరులకు పవిత్రమైన నమాజు సందర్భంగా మదీనామజీద్ దగ్గర మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి నియోజకవర్గ సమన్వయకర్త వి. ప్రమోద్ కుమార్ రెడ్డితో కలిసి ముస్లిం సోదరులకు కలిసి ఆత్మీయంగా పలకరించారు. నిరంజన్‌రెడ్డి, నేను ముస్లిం సోదరుల అభివృద్ధి కోసం, సంక్షేమం కోసం కృషిచేశామని మంత్రిగారు 3.50కోట్లతో షాదిఖాన, 30లక్షలతో ఈద్గా నిర్మాణం, విద్యార్థుల కోసం మైనారిటీ గురుకులాలు ఏర్పాటు చేశారని ఈ అభివృద్ధి ఇంకా కొనసాగాలంటే నిరంజన్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించి ఆశీర్వదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఛైర్మెన్ గట్టుయాదవ్, నందిమల్ల అశోక్, సర్దార్ ఖాన్, గులాం ఖాదర్ ఖాన్, సయ్యద్ జమీల్, మహ్మద్ జహంగీర్, సమ్మద్, జోహెబు, ఫజల్, ఆరీఫ్, పాషా, ఖాదర్, బాబా, తదితరులు పాల్గొన్నారు.

# పొరపాట్లు జరగకుండా ఎన్నికల విధులను నిర్వర్తించాలి

**– జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హొలికేరి**



ఇబ్రహీంపట్నం, నవంబర్ 17 (తీన్మార్ న్యూస్): ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటిస్తూ పూర్తి అవగాహనతో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఎన్నికల విధులను నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హొలికేరి అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హొలికేరి, జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ తో కలిసి రిటర్నింగ్ అధికారులతో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పలు అంశాల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రిటర్నింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణలో భాగంగా నిర్వహించవలసిన కార్యకలాపాలపై పూర్తి అవగాహన ఉండాలని, ఈవీఎంల నిర్వహణపై, బ్యాలెట్ పేపర్ ప్రింటింగ్,తదితర అంశాల పై అవగాహన కలిగి ఉండాలన్నారు. బ్యాలెట్ పత్రాల ముద్రణలోనూ ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం ఇవ్వరాదన్నారు. రిటర్నింగ్ అధికారి పరిధిలోగల అన్ని టీములకు వారికి కేటాయించిన విధులపై పూర్తి అవగాహన కల్పించాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. ఎన్నికల (ఈవీఎంలు, వివి ఫ్యాట్ లను) పంపిణీ కేంద్రాల నుండి పోలింగ్ ముగిసిన తరువాత రిసెప్షన్ సెంటర్లకు జాగ్రత్తగా తీసుకువెళ్ళే విధంగా పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బందికి అవగాహన కల్పించాలని సూచించారు. సిబ్బందికి వాహనాలు ఏర్పాటు చేయాలని, పోలింగ్ కేంద్రాలలలో సిబ్బందికి అవసరమైన సదుపాయాలు కల్పించాలని, అవసరమైన త్రాగునీరు, విద్యుత్ సరఫరా, ఫర్నీచర్, టాయిలెట్స్ వసతులను పరిశీలించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ విషయంలోనూ అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పిడబ్ల్యుడి, సీనియర్ సిటిజన్స్ కు ఫామ్ – 12డి ఇవ్వాలన్నారు. ప్రతి ఓటర్ కు ఓటర్ సమాచార స్లిప్పులను వంద శాతం పంపిణీ చేయాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియకు అవసరమైన ఆయా అన్ని పనులు ముందస్తు ప్రణాళికతో పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో రిటర్నింగ్ అధికారులు, పోలీస్ అధికారులు, రవాణా శాఖ అధికారులు, ఎన్నికల విభాగం అధికారి సైదులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యంతో ఎండుతున్న హరితహారం మొక్కలు....!

- **స్మశానవాటికలో పెరిగిన పిచ్చిమొక్కలు**
- **పట్టించుకోనే నాథుడే లేని అధికారులు**
- **నర్సరీలో మొక్కల సంరక్షణ కరువు**
- **నిరుపయోగంగా స్మశాన వాటిక**
- **లక్షల్లో నిధులు వృదా....**



సంరక్షణ లేని నర్సరీ







నిరుపయోగంగా ఉన్న స్మశాన వాటిక



రాజన్న సిరిసిల్లా ప్రతినిధి, నవంబర్ 17(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించిన హరితహారం కార్యక్రమం నీరుకారిపోతుంది. తంగాళ్ళపల్లి మండలంలోని గండిలచ్చపేట గ్రామంలో లక్షలాది రూపాయలతో నిర్మించిన స్మశానవాటిక, స్నానాపు గదులు నిరుపయోగంగా మారింది అలాగే నర్సరీలో లో పిచ్చి మొక్కలు పెరిగి నిరుపయోగంగా మారింది అలాగే హరితహారం మొక్కలను సైతం స్మశానవాటికలోకి తరలించి వాటిని నాటడం లో నిర్లక్ష్యం వహిస్తున్నారు. లక్షలాది రూపాయలతో నిర్మించిన నిర్మాణనాలు నిరుపయోగంగా మారడం బాధాకరం అని గ్రామస్థులు వాపోతున్నారు. అలాగే నర్సరీలో ఉన్న దాదాపు నాటడానికి సిద్ధంగా ఉన్న పదివేలపై చిలుకు పులా,పండ్ల మొక్కలు వాటి సంరక్షణకు నోచుకోలేక ఎండిపోతున్నాయి, రాష్ట్రంలో 27శాతం ఉన్న అడవులను 33 శాతానికి పెంచాలని గత ప్రభుత్వం హరితహారం, పల్లె పకృతివనం అని వివిధ రకాలుగా పచ్చదనాన్ని పెంచేందుకు రాష్ట్రాన్ని ముందుకు తీసుకురావడానికి కృషి చేస్తే గ్రామంలో పూల, పండ్ల మొక్కలను, పెంచి గ్రామంలో ఉన్న ఉపాధిహామీ కూలీలకు ఉపాధిహామీ పథకం క్రింద ఉపాధికల్పించే ప్రయత్నం చెయ్యకుండ, మొక్కలను సంరక్షించే బాధ్యత గ్రామ సర్పంచ్ మరియు గ్రామ కార్యదర్శికి ఎంతయినా ఉందని పంచాయతీ రాజ్ చట్టంలో ఉన్నదని అయిన వాటిని పట్టించుకోకుండ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవరించడం చాలా బాధాకరం వీటినే కాకుండా సీడ్ బాల్ ప్రక్రియలో భాగంగా విసిరిన బాల్స్ ని సంరక్షించే బాధ్యత దేవుడెరుగు వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి మొక్కలు ఎండిపోవడానికి కారణం అయినా వారిపై వెంటనే చర్యలు తీసుకొని వాటిని సంరక్షించే బాధ్యత ఉన్నతాధికారులకు అప్పగించాలని గ్రామస్థులు కోరారు. ఈ విధంగా చేసినవన్నీ నిరుపయోగంగా ఉన్నాయని, వాటికి ఖర్చు చేసిన నిధులు వృదా అయినట్టే.

# మృతురాల కుటుంబానికి ఆర్థిక సహాయం

**– అందజేసిన దైద పురుషోత్తం రెడ్డి**



అడ్డగూడూరు, నవంబర్ 17(తీన్మార్ న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా, అడ్డగూడూరు మండల పరిధిలోని రాపాక(డి) గ్రామంలో చిప్పలపల్లి నర్సయ్య సతీమణి చిప్పలపల్లి సునీత ఇటీవల మరణించారు. వారి కుటుంబ సభ్యులకు అడ్డగూడూరు మండల వైస్ ఎంపీపీ దైద పురుషోత్తం రెడ్డి కి తెలిపి, వారి సహకారంతో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెళ్లి వారు కుటుంబ సభ్యులకు రూ.10,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చిప్పలపల్లి పరశు రాములు, కాంగ్రెస్ యూత్ నాయకులు రాపోలు యాదగిరి, ముక్కామల శ్రీకాంత్, మిక్కర్ల సైదులు, చిప్పలపల్లి మధుసూదన్, ముక్కామల యాదమల్లు, ముక్కాముల మహేష్, చిప్పలపల్లి మహేష్, సంకటి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# బహుజనుల రాజ్యాధికారంతోనే అభివృద్ధి సాధ్యం

**– ప్రచారంలో బిఎస్పీ అభ్యర్థి మేడి ప్రియదర్శిని**







నకిరేకల్ ప్రతినిధి, నవంబర్ 17(తీన్మార్ న్యూస్): పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి బహుజనుల రాజ్యాధికారంతోనే సాధ్యమవుతుందని నకిరేకల్ బిఎస్పి అభ్యర్థి మేడి ప్రియదర్శిని అన్నారు. శుక్రవారం కేతేపల్లి మండలం చీకటి గూడెం, ఇప్పలగూడెం, తుంగతుర్తి, బీమరం, కొప్పోలు, ఉప్పాల పహాడ్ గ్రామాల్లో బహుజన రాజ్యాధికారం కోసం నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికల్లో బిఎస్పి అభ్యర్థిగా తనను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. బిఎస్పి రాజ్యాధికారంలోకి వస్తే కాన్సి యువ సర్కార్, బహుజన రైతు భీమా, దొడ్డి కొమరయ్య భూ హక్కు, చాకలి ఐలమ్మ మహిళా జ్యోతి, షేక్ బంద్ కి గృహజ్యోతి, పూలే విద్య దీవెన, బ్లూ జాబ్ కార్డ్, 100 సంవత్సరాల ఆరోగ్య భీమా కార్డు లాంటి బృహత్తర పథకాలు అమలు చేసి తీరుతామని ఈ పథకాలను విస్తృతంగా ప్రచారం అయ్యేవిధంగా ప్రజలు చైతన్యవంతులై జరగబోయే ఎన్నికల్లో బిఎస్పి పార్టీకి ఓటు వేయాలి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, నియోజకవర్గ మహిళ కన్వీనర్ మర్రి శోభ, నియోజకవర్గ కార్యదర్శి చందుపట్ల శృతి, మండల అధ్యక్షులు ఎడ్ల విజయ్, మండల ఉపాధక్షులు నాగిల్ల జానకిరామ్, జోగు శేఖర్, దాస్, చింత శ్రీకాంత్, కార్యదర్శి దుర్గం వెంకన్న, యస్వంత్, జగపతి, శ్రీరామ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# నిధానపల్లి బిఆర్ఎస్ లో భారీ చేరికలు

**– కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన చిరుమర్తి**

**– అభివృద్ధి చూసి పార్టీలో చేరినట్టు ప్రకటన**



రామన్నపేట, నవంబర్ 17(తీన్మార్ న్యూస్): మండలంలోని నిధానపల్లి గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ నారపాక లక్ష్మణ్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు నకిరేకల్ చిరుమర్తి లింగయ్య సమక్షంలో నార్కట్ పల్లి క్యాంప్ కార్యాలయం బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి నీ చూసి పార్టీలో చేరినట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడారి స్వామి యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు వర్కాల మొగులయ్య, నాయకులు చల్లా అశోక్, కడారి బిక్షమయ్య, దయ్యాల బిక్షమయ్య, నారపాక రవి, కడారి మల్లేశం, వర్కాల వినయ్, వర్కాల స్వామి, వర్కాల శీను, వర్కాల సూరత్, రాపోలు సుభాష్, నారపాక శీను, నారపాక సురేష్, నారపాక సంతోష్, వర్కాల సాయి, వర్కాల సుమన్, తదితరులు పాల్గొన్నారు.

# జన జాతర మధ్య కొనసాగిన బీర్ల ఐలయ్య ప్రచారం

**– గ్రామ గ్రామాన ఐలయ్యకు ఘన స్వాగతం**

**– జన బలానికి ధన బలానికి మధ్య జరుగుతున్న ఎన్నికలు**

**– కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య**







రాజాపేట, నవంబర్ 17(తీన్మార్ న్యూస్): కోట్ల రూపాయలు సంపాదించిన ఎమ్మెల్యే గొంగిడి సునీత ప్రజాబలం ఉన్న కాంగ్రెస్ పార్టీకి మధ్య ఎన్నికలు జరుగుతున్నాయని ఆలేరు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రాజపేట మండలంలోని రఘునాథపురం గ్రామంలో ఆలయాల్లో పూజలు చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం ప్రచార సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే రఘునాథపురం గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. దీంతో రఘునాథపురం గ్రామం తో పాటు 12 గ్రామాల ప్రజల ఆకాంక్ష నెరవేరుతుందన్నారు. ఆలేరు నియోజకవర్గంలో రాజపేట మండలంలో ఎలాంటి గుర్తించదగిన పనులు చేయని అసమర్ధ ఎమ్మెల్యే గొంగిడి సునీత అని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్ మాట్లాడుతూ పలుమార్లు రఘునాథపురం మండలం కోసం విన్నవించుకోగా ఎమ్మెల్యే గొంగిడి సునీత పట్టించుకోకపోగా రఘునాథపురం గ్రామం తో పాటు 12 గ్రామాల ప్రజలను మూరు?లుగా సంబోధించడం న్యాయం కాదన్నారు. సర్పంచి గాడిపల్లి శ్రవణ్ మాట్లాడుతూ మండలం కోసం పోరాటం చేస్తున్న తమపై అబాండాలు వేస్తూ అవమానపరిచినందుకే గ్రామ ప్రజల సూచన మేరకు బాధ్యతాయుతంగా బిఆర్ఎస్ పార్టీ నుండి బయటకు వచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు నీల పద్మ, ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్, టిడిపి, సిపిఐ నాయకులు రఘునాథపురం గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాలేజ్ సుమలత, ఇంజ నరేష్, నమిల మహేందర్ గౌడ్, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మహిళలు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. గ్రామాలలో భారీ ప్రదర్శనలు నిర్వహించారు. నినాదాలతో హొరెత్తించారు. కార్యక్రమాలను పరిశీలించిన పార్టీ పరిశీలకులు పాటిల్ సంతోషం వ్యక్తం చేశారు. రఘునాథపురం గ్రామంలో నాగలిని బహుకరించి సత్కరించారు రాజపేట మండలం రఘునాథపురం, చల్లూరు, బేగంపేట, రేణిగుంట, నరసాపురం, రాజాపేట, బసంతాపురం, కాల్వపల్లి గ్రామాలలో బీర్ల పర్యటన విజయవంతంగా సాగింది.



# బూత్ కమిటీ మెంబర్ల సమావేశం

**బూత్‌ల వారీగా ప్రచారం చేయాలి– బెడిద వీరేశం పిలుపు**



రాజాపేట, నవంబర్ 17(తీన్మార్ న్యూస్): రాజపేట మండల కేంద్రంలో బూతుల వారీగా 100 మంది ఓటర్లకు ఒక ఏజెంట్ లు పగడ్బందీ ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లకు కోరాలని రాజపేట పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెడిద వీరేశం కోరారు. శుక్రవారం రాజపేట పార్టీ కార్యాలయంలో ఆయన బూతు ఏజెంట్లు 100 మంది ఓటర్లకు చొప్పున గల ఏజెంట్ల ను సమావేశపరిచి పలుకు సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సట్టు తిరుమలేష్, మాడిశెట్టి సత్యనారాయణ, గుర్రం నరసింహులు, ఎర్ర గోగుల జస్వంత్, చింతల దాస్, ఎర్ర గోకుల రాజు, బిల్లకూరు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులను చట్ట సభల్లోకి పంపాలి

- ప్రజల పక్షాన ఉండి, కొట్లాడి, పోట్లాడేది కమ్యూనిస్టులే
- సిపియం కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు








నకిరేకల్ ప్రతినిధి, నవంబర్ 17(తీన్మార్ న్యూస్): నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసే కమ్యూనిస్టులను చట్ట సభలకు పంపాలని సిపియం కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. రామన్నపేట మండలంలో సిపియం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు ప్రచార పర్యటన కొమ్మాయిగూడంలో ప్రారంభమై పలు గ్రామాలు ప్రచారం కొనసాగుతుంది. వెల్లంకి గ్రామంలో జరిగిన ప్రచారానికి హాజరైన చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ నిత్యం ప్రజల పక్షం నిలిచి ప్రజా పోరాటాలు చేసే కమ్యూనిస్టులను గెలిపిస్తే చట్ట సభల్లో పోరాటం చేస్తామన్నారు. రాజకీయాలను వ్యాపారంగా మార్చి కలుషితం చేసిన బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలను ఓడించాలన్నారు. రామన్నపేట ప్రాంతంలో రైతులకు సాగునీరు కోసం అనేక దశాబ్దాలుగా



పోరాటం జరుగుతున్న అనేక మంది పాలకులు మారుతున్న ఇప్పటికీ ఎక్కడ వేసిన గొంగడి అలాగే ఉంది ధర్మారెడ్డి, పిలాయిపల్లి కాలువలో భూములు కోల్పోయిన రైతులకు ఇప్పటికి పరిహారం అందలేదు కాలువలు పూర్తయి నీరందలేదు రామన్నపేట ప్రభుత్వాసుపత్రి 100 పడుకలుగా మారుస్తామని హామీలే తప్ప అమలుకు నోచుకోక ప్రచారానికే మిగిలిపోయింది మూసి గత దశాబ్దాలుగా శిథిలావస్థకు చేరిన ఆధునికీకరణకు నిధులు కేటాయించలేదు. పాత నియోజకవర్గ కేంద్రమైన రామన్నపేట అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నది సిపిఎం అభ్యర్థిని గెలిపిస్తే శాసనసభలో రామన్నపేటలో ప్రజా సమస్యలపై గొంతెత్తి మాట్లాడడానికి అవకాశం ఉంటుంది. ఎన్నికల్లో అవకాశవాదులను ఓడించి కమ్యూనిస్టు అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, మల్లం మహేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి, బలుగూరి అంజయ్య, బోయిని ఆనంద్, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, ఎంపీటీసీలు బడుగు రమేష్, ఎర్రోళ్ల లక్ష్మమ్మ, సర్పంచ్ జల్లల లక్ష్మమ్మ, మండల నాయకులు కందుల హనుమంతు, కల్లూరి నగేష్, గాదె నరేందర్, మేడి గణేష్, ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటి సభ్యురాలు మెడబోయిన మమత, గొరిగే సోములు, మెడబోయిన శీను, వేముల సైదులు, బావండ్లపల్లి బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

- సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో ఓటరు అవగాహన సదస్సు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 17(తీన్మార్ న్యూస్): ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ న్యాయవాది కోకా రంజిత్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డలో నిర్మల స్కూల్ ఆఫ్ నర్సింగ్ లో సమత సైనిక్ దళ్ ఆధ్వర్యంలో పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ, అభినా ఛారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు ఓటు అనేది వజ్రాయుధమని రాజ్యాంగం కల్పించిన హక్కు అని దీనిని ఎవరు అమ్ముకోవద్దని 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు కి భారత రాజ్యాంగం 1950 సంవత్సరం జనవరి 25న, 326 వ నిబంధన ద్వారా ఓటు హక్కు ను కల్పించిందని తెలిపారు. ఓటును అమ్ముకోవడం ద్వారా అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని ప్రజాస్వామ్య పార్లమెంటరీ వ్యవస్థ లో ఓటు ను వృధా చేసుకోకుండా సమర్థులైన ప్రజా ప్రతినిధులకు అమూల్యమైన ఓటును హక్కు ద్వారా



ఎన్నుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్మల స్కూల్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ ఆనంద్ రావు, న్యాయవాది బొల్లెద్దు వెంకటరత్నం, సమతా సైనిక్ దళ్, పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ, అభినా ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు నిర్మల స్కూల్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటున్న వివిధ పార్టీల నాయకులు

- హస్తం పార్టీలో కొనసాగుతున్న చేరికల జోరు

రాజన్న సిరిసిల్లా ప్రతినిధి, నవంబర్ 17(తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీలో చేరిన తంగళ్ళపల్లి గ్రామ వివిధ పార్టీ నాయకులను, యూత్ కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ప్రెసిడెంట్ చుక్క రాజశేఖర్, ఎగుర్ల ప్రశాంత్, అంకారపు లక్ష్మీ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన తంగళ్ళపల్లి గ్రామానికి చెందిన యువకులు చేరి స్థానిక నేత కె కె మహేందర్ రెడ్డి కోరకు అహర్నిశలు శ్రమించి గెలిపిస్తాం అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సిరిసిల్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి చేరిన నాయకులను ఉద్దేశిస్తు రానున్న రెండు వారాలు కీలకమైన రోజులు అని ప్రతి ఒక్క కార్యకర్త ఇల్లు ఇల్లు తిరిగి కాంగ్రెస్ పార్టీ



యొక్క ఆరు గ్యారెంటీలు వివరించి చెప్పాలని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ప్రవీణ్ జెటోనీ, మరియు ఇతర నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ





రాజన్న సిరిసిల్లా, నవంబర్ 17(తీన్మార్ న్యూస్): ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేల జిల్లా లో పకడ్బంది భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అన్నారు. శుక్రవారం రోజున ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు అయిన గూడెం, నామపూర్, ముస్తాబాద్, పోతూగల్, బదనకల్ గ్రామాలను సందర్శించి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవవులసిన భద్రత చర్యల మీద అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో సమస్యాత్మక గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా తగిన బందోబస్తు చర్యలను తీసుకోనున్నట్లు తెలిపారు. పోలీస్ సిబ్బంది విసిబుల్ గా ఉంటూ క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను నిరంతరం సందర్శిస్తూ అక్కడి ప్రజలకు ప్రశాంత వాతావరణంలోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎటువంటి గొడవలు లేకుండా ఎన్నికలను సజావుగా నిర్వహించేలా తోడ్పాటు అందించాలని అవగాహన కల్పించాలన్నారు. క్రిటికల్ ప్రాంతాల్లో వీలైనంత ఎక్కువగా ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్, వాహన తనిఖీలు, లు నిర్వహించి ఓటర్లకు భద్రతా భావాన్ని కలిగించాలన్నారు. ఎన్నికల పోలింగ్ తేదీ దగ్గర పడుతున్న సందర్భంగా రెట్టించిన ఉత్సాహంతో పనిచేయాలని, ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున విధుల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే శాఖపరమైన చర్యలు తప్పవన్నారు. అనంతరం ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బధనకల్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ తనిఖీ చేసి వాహన తనిఖీలు చేసి వాహనాలను నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతో పాటు, ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతో పాటు, వాహనాలను క్షుణ్ణముగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు. ఎస్పీ వెంట డిఎస్పీ ఉదయ్ రెడ్డి, ఎస్ఐ శేఖర్ రెడ్డి, తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో సోలిపూర్

- జోరుగా ఉపందుంకున్న ఎన్నికల ప్రచారం
- మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి, కూతుర్లు డాక్టర్ ప్రత్యుష, తేజశ్విని



వనపర్తి టౌన్, నవంబర్ 17(తీన్మార్ న్యూస్): రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రత్యేక చొరవతో సోలిపూర్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలిపారని మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి, కూతుర్లు డాక్టర్ ప్రత్యుష, తేజశ్విని గ్రామ ప్రజలకు వివరించారు. శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి వారు ఎన్నికల ప్రచారంను నిర్వహించారు. ముందుగా గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని వారు ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోలిపూర్ గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించే రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపును తీసుకొని రావడం జరిగిందని వారు వివరించారు. రూ 3 లక్షలతో



ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ బ్యాలెన్స్ పనుల నిర్మాణం, రూ 3 లక్షలతో వాల్మీకి కమ్యూనిటీ హాల్ బ్యాలెన్స్ వర్క్ నిర్మాణం, రూ 50 లక్షలతో సోలిపూర్ నుండి కోతలకుంట తండా వరకు బిటి రోడ్డు నిర్మాణం, రూ 11కోట్ల 86 లక్షలతో 236 నిరుపేద కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం, రూ 20 లక్షలతో ఆరోగ్య ఉపకేంద్ర నిర్మాణం, రూ 5 లక్షలతో యూత్ భవనం నిర్మాణం, రూ 4 లక్షలతో సబ్ సెంటర్ నిర్మాణం, రూ 5 లక్షలతో యాదవ భవన నిర్మాణం, రూ కోటి 28 లక్షల 90 వేలతో 33 సిసి రోడ్ పనులు ఇలా ఎన్నో పనులు చేయడం జరిగిందని, అభివృద్ధి పనులన్నీ మీ కండ్ల ముందు ఉన్నాయన్నారు. గత ఎన్నికల్లో మించిన మెజారిటీ అందించి మరోసారి అవకాశం ఇవ్వాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్ ఫారం సలహా మండలి సభ్యులు లక్ష్మారెడ్డి, సర్పంచ్ పద్మ శ్రీ, మార్కెట్ వైస్ చైర్మన్ బాలేశ్వర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పురేందర్ రెడ్డి, రాష్ట్ర సహకార సంఘం సభ్యులు పురుషోత్తం, తదితర నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

- వివిధ గ్రామాల సర్పంచులు మూకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

రాజాపేట, నవంబర్ 17(తీన్మార్ న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి. శుక్రవారం ఈ చేరికలతో బిఆర్ఎస్ పార్టీకి భారీగా షాక్ తగిలింది. అలేరు మండలం, శారాజిపేట గ్రామ సర్పంచ్ బండ పద్మ పర్వతాలు, కొల్లూరు గ్రామ సర్పంచ్ కోటగిరి జయమ్మ, తూర్పుగూడెం గ్రామ సర్పంచ్ వంగల శ్రీశైలం, గోలునుకొండ గ్రామ సర్పంచ్ బైరా పాకా లక్ష్మీ రాంద్రయ్య, గోలునుకొండ మాజీ పాల సెంటర్ చైర్మన్ కొలనుపాక సత్య నారాయణ, ఆత్మకూరు మండలం కాప్రాయిపల్లి గ్రామ సర్పంచ్ వరలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి తో పాటు పెద్ద



ఎత్తున్న అలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారికి బీర్లు ఐలయ్య పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వారికి ఎల్లవేళలా అండదండగా ఉంటానని హామీ ఇచ్చారు.

# ఆత్మీయ సమ్మేళనానికి భారీగా తరలి వెళ్ళిన ముదిరాజులు

రాజాపేట, నవంబర్ 17(తీన్మార్ న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి లో నిర్వహించిన ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనానికి శుక్రవారం రాజపేట మండలంలోని పలు గ్రామాల నుంచి ముదిరాజుల సంఘం మండల అధ్యక్షుడు మెడబోయిన శివరాములు ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రాజాపేట సెంటర్లో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ముదిరాజులు తమ ఆకుల సాధనకై సమిష్టిగా పోరాటం చేయాలని కోరారు. అనంతరం వాహనాల్లో ఆత్మీయశాఖ మహిళాలోనికి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ముదిరాజులు పులిసేంద్రయ్య, పాండవుల లక్ష్మణ్, నీల నర్సింలు, బోయిని తిరుపతి, బాబు, చెప్పాల మహిపాల్, మహంకాళి కనకయ్య, రాజాలు సత్యనారాయణ, కిరణ్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.



# రంగాపురంలో మేఘారెడ్డికి బ్రహ్మరథం

- రాంచంద్రారెడ్డి ఆధ్వర్యంలో భారీగా చేరికలు

పెబ్బేరు, నవంబర్ 17(తీన్మార్ న్యూస్): ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో శుక్రవారం ప్రచారం చేపట్టిన కాంగ్రెస్ అభ్యర్థి తూడి మేఘా రెడ్డికి రంగాపురం గ్రామ బి.రాంచంద్రారెడ్డి అధ్వర్యంలో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. వందలాదిగా తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు పెద్దలు ముఖ్య నాయకు లందరూ ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ఆయన అంబేద్కర్ విగ్రహానికి, గంగమ్మ విగ్రహానికి వివేకానంద వాల్మీకి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన రంగాపురం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహిళలు మంగళారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఇంత పెద్ద ఎత్తున స్వాగతం పలికిన రంగాపురం గ్రామ ప్రజలకు ఆయన అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమల్లోకి వస్తే ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అమలు అవుతాయన్నారు. 2 లక్షల ఉద్యోగాలు, రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ పై మొదటి సంతకం చేస్తారన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు నెలకు 2500 ఆర్థిక సహాయం, 500 రూపాయలకే సిలిండర్, చదువుకునే విద్యార్థులకు స్కూటీల పంపిణీ, రైతులకు 15వేల పంట పెట్టుబడి సహాయం, కౌలు రైతులకు 12 వేల పంట పెట్టుబడి సహాయం,





లాంటి అనేక పథకాలు అమలు అవుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెబ్బేరు మండలం, రంగాపురం నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముఖ్య కార్యకర్తలు ముదిరాజులు, యాదవులు, వాల్మికులు, ఎస్సీ వాడలోని ఎస్సీ కులస్తులు దాదాపు 600 మంది భీఆర్ఎస్ లో చేరారు. పెబ్బేరు మండలంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ ఎత్తున చేరికలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా వనపర్తి కాంగ్రెస్ అభ్యర్థి తూడి మెగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అరాచకం అవినీతి పెరిగిపోయిందన్నారు. దానివల్ల ఉద్యోగ ఉపాధి అవకాశాలు రావట్లేదని పేర్కొన్నారు. అందుకే తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ వాళ్ళని తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధితోపాటు ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. పెబ్బేరు మండలంలోని రంగాపురం గ్రామంలో దాదాపు 600 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కాంగ్రెస్ నియోజకవర్గ నేత ఎమ్మెల్యే అభ్యర్థి తూడి మేఘా రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, రామచంద్రారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ సాగర్, మాలపల్లి మన్యం, యుగంధర్ రెడ్డి, భరత్ కుమార్ రెడ్డి, ధర్మారెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య, మాజీ సర్పంచ్ హనుమన్న, సింగిల్ విండో మాజీ చైర్మన్ రామకోటి, బాపన్పల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కరెంట్ మొదట ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

**– వేముల వీరేశం గెలుపకై ఇంటింటా ప్రచారం**



రామన్నపేట, నవంబర్ 17(తీన్మార్ న్యూస్): ఉచిత కరెంట్ మొదట ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశంను గెలిపించాలని కోరుతూ రామన్నపేట మండలం, వెల్లంకి గ్రామంలో ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు అయిటిపాముల పెద్దులు ఆధ్వర్యంలో మేనిఫెస్టోను వివరించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ గెలిస్తే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గ్యాస్ 500, రైతు బంధు సంవత్సరానికి 15000, పెన్షన్ 4000 ఇస్తుందని అన్నారు. వేముల వీరేశం చేయి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు అయిటిపాముల పెద్దులు, కార్యదర్శి నిమ్మల మధు, మాజీ సర్పంచ్ పున్న నరసింహ, తాటిపాముల శేఖర్, గంజి చక్రపాణి, పోచబోయిన పరమేష్, నకిరేకంటీ స్వప్న రవీందర్, ఎడ్ల సురేందర్ రెడ్డి, పోచబోయిన నరసింహ, జంపాల అరవింద్, యూత్ అధ్యక్షుడు కోరబోయిన మధు, కే.కిరణ్ గౌడ్, సాగర్ల సైదులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎన్ఎస్యుఐ యూత్ నాయకులు, సీనియర్ కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**– అన్ని వసతులు కల్పించాలి**
**– ఓట్ల స్లీప్ ల పంపిణీ త్వరగా పూర్తి చేయాలి**
**– సి – విజిల్ యాప్ అవగాహన కడపత్రాలు అందించాలి**
**– జిల్లా కలెక్టర్ జెడెంగే హనుమంతు కొడింబా**







భువనగిరి జిల్లా ప్రతినిధి, నవంబర్ 17(తీన్మార్ న్యూస్): పోలింగ్ స్టేషన్లలో అన్ని వసతులు పూర్తి చేసుకోవాలని, ఇంటింటికి వెళ్లి ఓటరు స్లిప్పులు పంపిణీ చేయాలని, వాటితో పాటు ఓటర్ గైడ్, సి -విజిల్ యాప్ అవగాహన కరపత్రాలు అందించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన రాజపేట మండలంలోని రేణిగుంట జిల్లా పరిషత్ హైస్కూల్లోని 102, 103 పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఎలక్షన్ కమిషన్ నిబంధన ప్రకారం పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు తప్పనిసరిగా ఉండాలని, ఏవైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే వెంటనే పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఓటు హక్కు అందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ ఓటు చేసేలా క్షేత్రస్థాయిలో ఓటర్ స్లిప్పులు, ఓటర్ గైడ్ అందించాలని, ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి, ఎన్నికల నియమాలను ఉల్లంఘిస్తే సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయాలనే అవగాహన క్షేత్రస్థాయిలో ప్రజలకు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జ్ఞాన ప్రకాష్, బూత్ లెవల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నాపై ఇష్టం వచ్చినట్లు మాటలు మాట్లాడుతుండ్రు

**– చాలా మంది రాజకీయ జీవితం ఆగం చేసింది మీరే..**
**– మీడియా సమావేశంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి ఫైర్.....**



నల్లగొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 17(తీన్మార్ న్యూస్): నామీద ఇష్టం వచ్చినట్లు మాటలు మాట్లాడుతున్నారని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య ఫైర్ అయ్యారు. శుక్రవారం నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ దళిత కుటుంబానికి చెందిన నాపై కోమటిరెడ్డి సోదరులు నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. నకిరేకల్ లో తాగుబోతులు, కిరాయి రౌడీలతో కోమటిరెడ్డి సోదరులు రాజకీయం చేస్తున్నారన్నారు. 18 వేల కోట్లకు బిజెపికి అమ్ముడుపోయిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి నాపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని అన్నారు. జిల్లాలో చాలామంది రాజకీయ జీవితాన్ని ఆగం చేసిన చరిత్ర కోమటి రెడ్డి బ్రదర్స్ ది అని అన్నారు. అవసరం ఉన్నప్పుడు ఒకలాగా, అవసరం తీరాకా ఒకలా మాట్లాడే వ్యక్తిత్వం మీదన్నారు. స్థాయిని మరిచి, సర్పంచ్ స్థాయికి దిగజారి రాజ్ గోపాల్ రెడ్డి రాజకీయం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. డబ్బులు పంచి జైజైలు కొట్టించుకోవడం వారికి మొదటి నుండి అలవాటు అని అన్నారు. రోజుకో మాట, పూటకో వేషంతో జనాలను కన్ఫ్యూస్ చేసే క్యారెక్టర్ బ్రదర్స్ ది అని అన్నారు. నేను పార్టీ మారడానికి గల కారణాలు నా నియోజకవర్గ ప్రజలకు తెలుసు అని తెలిపారు. గతంలో వీరేశం ఎమ్మెల్యేగా ఉన్నపుడు నియోజకవర్గంలో జరిగిన దారుణాలను ప్రజలెవ్వరూ మర్చిపోలేదు అని గుర్తు చేశారు. మళ్ళీ ఎమ్మెల్యేగా వీరేశం గెలిస్తే పండబెట్టి తొక్కుతాం అనడంలో రాజ్ గోపాల్ రెడ్డి ఆంతర్యం ఏమిటో నకిరేకల్ ప్రజలకు చెప్పాలని ప్రశ్నించారు. కోమటిరెడ్డి సోదరులు ఓటమి భయంతోనే మతి స్థిమితం లేని మాటలు మాట్లాడుతున్నారు. బొడ్డుపల్లి శ్రీనును హత్య చేసినట్లే నకిరేకల్ లో హత్యలకు కోమటిరెడ్డి సోదరులు కుట్రలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. నల్లగొండ, మునుగోడు ప్రజలు మీకు చుక్కలు చూపించి, మూడు చెరువుల నీళ్లు తాపించడం ఖాయమని అన్నారు. కులం పేరుతో రాజకీయాలు చేయడం కోమటిరెడ్డి సోదరులకు వెన్నతో పెట్టిన విద్య, మునుగోడు లో నువ్వు, నల్లగొండలో మీ అన్న 50 వేల ఓట్లతో ఓడటం ఖాయ అన, సూర్యాపేటలో మీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిత్తు చిత్తుగా ఓడిపోవడం కూడా ఖాయం అని, పేదోడి ఎదుగుదలను ఓర్వలేని మనస్తత్వం కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ది అన్నారు. ఓట్ల పండుగకు ఉర్లల్లోకి వచ్చే టూరిస్ట్ లు కోమటిరెడ్డి బ్రదర్స్ అన్నారు. జీవితంలో గెలుపు ఓటములు అన్నీ చూసా, మీ బెదిరింపులకు బయపడేది మాత్రం లేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు జిల్లాను దోచుకున్న చరిత్ర కోమటిరెడ్డి సోదరులది అన్నారు. రాజ్ గోపాల్ రెడ్డి అహంకారానికి మునుగోడులో భారీ మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా,మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


# జిల్లా కేంద్రంలో వైన్స్ షాపులపై ఎన్నికల అధికారులు నిఘా

**– ఆకస్మిక తనిఖీ చేసిన ఎన్నికల వ్యయ పరిశీలకులు రాజేష్ కుమార్**





భువనగిరి జిల్లా ప్రతినిధి, నవంబర్ 17(తీన్మార్ న్యూస్): భువనగిరి జిల్లా కేంద్రంలో వైన్ షాప్ లపై ఎన్నికల అధికారులు నిఘా పెట్టారు. భువనగిరి జిల్లా ఎన్నికల పరిశీలకులైన రాజేష్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రూల్స్ ప్రకారమే అమ్మకాలు జరపాలని సూచించారు. భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎస్వి వైన్స్, లక్ష్మీ వైన్స్, సీతార వైన్స్ లలో తనిఖీలు చేపట్టి, రికార్డులను పరిశీలించారు. ఎన్నికల నియమాలని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలో భువనగిరి జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ కే.నవీన్ కుమార్, భువనగిరి ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.నాగిరెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ సాయికిరణ్ రెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజలను పట్టించుకోని మంత్రి జగదీష్ రెడ్డి ని ఓడించాలి

**– సూర్యాపేట బిజెపి అభ్యర్థి సంకినేని వెంకటేశ్వర రావు**



సూర్యాపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 17(తీన్మార్ న్యూస్): పేద ప్రజలను ఏ రోజు కూడా పట్టించుకోని మంత్రి జగదీష్ రెడ్డిని నవంబరు 30న జరిగే శాసన సభ ఎన్నికల్లో ఓడించాలని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సంకినేని వెంకటేశ్వర్ రావు అన్నారు. శుక్రవారం రాత్రి స్థానిక రాజీవ్ నగర్ నందు జరిగిన బిజెపి ఎన్నికల ప్రచారంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సంకినేని వెంకటేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలతో వచ్చిన తెలంగాణ లో యువతకు ఉద్యోగాలు రాలేదని తెలిపారు. కాంట్రాక్టు ఉద్యోగాల పేరుతో నిరుద్యోగ యువకుల నుండి లక్షలాది రూపాయలు వసూలు చేసి ఉద్యోగాలు ఇవ్వలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రములో కేవలం కెసిఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిందని అన్నారు. సూర్యాపేట లో డబల్ బెడ్ రూం ఇండ్లు పేదలకు కాకుండా కౌన్సిలర్ లు చెప్పిన వారికి ఇచ్చారని ఆరోపించారు. గృహలక్ష్మి ఇండ్లు కూడ సంపన్నులకే ఇస్తున్నారని, దళిత బంధు కూడ నాయకుల సన్నిహితులకే ఇచ్చారని చెప్పారు. కెజి టు పిజి విద్యలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలం చెందిందని అన్నారు. రాష్ట్రంలో కొత్తగా తెల్ల రేషన్ కార్డు లు ఇవ్వడం లేదని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పథకం ప్రవేశ పెట్టిందని అన్నారు. సూర్యాపేట లో పేదలందరికి ఆయుష్మాన్ భారత్ కోసం బిజెపి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా క్యాంపులు నిర్వహించామని చెప్పారు. కరోనా సమయంలో పేదలకు కేంద్ర ప్రభుత్వం ఉచితంగా రేషన్ ఇచ్చిందని, దేశవ్యాప్తంగా ఉచితంగా కరోనా నిర్మూలన కోసం వ్యాక్సిన్ వేసినట్లు చెప్పారు. కెసిఆర్ పాలనలో కరెంటు బిల్లులు విపరీతంగా పెంచి పేదల నడ్డి విరిచిందని అన్నారు. ఆర్టిసి బస్సు చార్జిలు, రిజిస్ట్రేషన్ చార్జిలు పెంచారని అన్నారు. మద్యం ఏరులై పారుతుందని, ఎక్కడ చూసినా బెల్టు షాపులే వున్నాయని అన్నారు. ఎస్సీ ల ఎబిసిడి వర్గీకరణకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కమిటీ వేశారని, మందక్రిష్ణ మాదిగ పోరాటం విజయవంతం అయిందని అన్నారు. బిజెపి ని గెలిపిస్తే నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని అన్నారు. ఎన్నికలు రావడంతో మంత్రి జగదీష్ రెడ్డి పేద ప్రజలపై కపట ప్రేమ చూపుతున్నాడని అన్నారు. అభివృద్ధి పనుల ముసుగులో మంత్రి, ఆయన అనుచరులు ఆస్తులు కూడబెట్టారని విమర్శించారు. బీజేపీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే కుటుంబంలో ఇద్దరూ వ్యక్తులకు ఆసరా ఫించన్లు, రైతులకు ఉచితంగా రెండు బస్తాల యూరియా, రెండు బస్తాల డీఏపీలను అందజేస్తామన్నారు. సూర్యాపేట జిల్లాకు రైల్వేమార్గం బీజేపీతోనే సాధ్యమన్నారు. బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని, సంకినేని వెంకటేశ్వర రావు ను ఎమ్మెల్యే గా గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు కోటగిరి రాధాకృష్ణ, కౌన్సిలర్ కట్కూరి కార్తిక్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, అధికార ప్రతినిధి పల్సమల్సూర్, కొప్పుల క్రాంతి రెడ్డి, అగ్రూరి శివ, గణేష్, పెంద్ర కృష్ణ, జల్లి గణేష్, పరశురాములు, భరత్, అరుణ్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ రోజున లైవ్ కెమెరాల ఏర్పాటు

**– 26 నాటికి పూర్తి చేయాలి**
**– ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్**



సూర్యాపేట, జిల్లా ప్రతినిధి, నవంబర్ 17(తీన్మార్ న్యూస్): కౌంటింగ్ రోజున స్థానిక వ్యవసాయ మార్కెట్ నందు నియోజక వర్గాలకు కేటాయించిన కౌంటింగ్ హాల్ లోపల, బయట అలాగే స్టాంగ్ రూమ్స్ బయట లైవ్ కెమెరాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావ్ ఆదేశించారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ నందు డిసెంబర్ 3 న జిల్లాలోని నాలుగు నియోజక వర్గాలకు సంబంధించి ఓట్ల లెక్కింపు నేపథ్యంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశించిన చోట లైవ్ కెమెరాలు ఈ నెల 26 తేదీ నాటికి పూర్తి చేయాలని వచ్చే ప్రజా ప్రతినిధులు, పోలింగ్ ఏజెంట్లకు ఎక్కడ కూడా అసౌకర్యం కలగకుండా లైవ్ కెమెరాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. నాలుగు కౌంటింగ్ హాల్స్ లో లోపల, బయట లైవ్ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కౌంటింగ్ రోజున హాల్ లో 14 టేబుల్స్, ఆర్ఓ టేబుల్ అలాగే ఏర్పాటు చేసే గ్యాలరీలో నాలుగు లైవ్ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అదేవిదంగా నిర్దేశించిన రూట్ నందు, అన్ని స్ట్రాంగ్ రూమ్స్ వద్ద బయట లైవ్ కెమెరాలు అమర్చాలని సూచించారు. ఈ సమావేశంలో ఈ. డి.ఎం. గఫ్ఫార్, ఎలక్షన్ సెల్ డి.టి. వేణు, ఎస్.ఆర్.ఎం ఏజెన్సీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# యాభై వేల మెజారిటీతో గెలుపు ఖాయం

**– రోడ్ షో లో పాల్గొన్న దామోదర్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, వేముల వీరేశం**
**– రోడ్ షోలో పాల్గొన్న వేలాది మంది కాంగ్రెస్ శ్రేణులు**
**– దామోదర్ రెడ్డి సమక్షంలో 15 వ వార్డు కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ కాంగ్రెస్ లో చేరిక**





సూర్యాపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 17(తీన్మార్ న్యూస్): సూర్యాపేట నియోజకవర్గంలో ప్రజల ఆశీర్వాదం తో యాభై వేల మెజారిటీతో గెలుపు ఖాయమని సూర్యాపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. ఎస్ఈ ఇంజనీరింగ్ కళాశాల నుంచి పిఎస్ఆర్ సెంటర్ వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో అవినీతి మయంలో కూరుకు పోయిందని ఇసుక మాఫియా, లాండ్ మాఫియా, మద్యం మాఫియా ఎక్కువైందని విమర్శించారు. 1200 మంది ఆత్మబలిదానాల వలన రాష్ట్రం ఏర్పడిందని కానీ నీల్లు, నిధులు, నియామకాలు, అమలు చేయడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ప్రకటించిన హామీలు ఏ ఒక్కటి అమలు కాలేదని బంగారు తెలంగాణ లో ప్రజల బ్రతుకుల్లో మార్పు అభివృద్ధి లేదని కానీ, కెసిఆర్ కుటుంబం బాగు పడిందని ప్రజల బతుకుల్లో మార్పు రాలేదని ఆక్షేపించారు. అరవై ఏళ్ల కాంగ్రెస్ పరిపాలన లో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని గుర్తుచేశారు. ఇల్లు కట్టుకోడానికి పేద వారికి ఐదు లక్షల రూపాయలు ఇస్తామని, ప్రతి ఇంటికి 200యూనిట్ల కరెంట్ ను ఉచితంగా ఇస్తామని, ఐదు గ్యారంటీ పథకాలను వెంటనే అమలు చేయనున్నట్లు తెలిపారు. వృద్ధులకుపెన్షన్ ను నాలుగు వేల రూపాయలు రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు కౌలు రైతులకు పెట్టుబడి కింద 15వేల రూపాయలు ఇస్తామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే గా గెలుపొందిన అనంతరం పట్టణం లో అండర్ గ్రౌండ్ నిర్మాణం చేపడతాననిహామి ఇచ్చారు. పదేళ్లు సూర్యాపేట శాసనసభ్యులు గామంత్రి గా ఉన్న జగదీష్ రెడ్డి చేసిన అభివృద్ధి శూన్యం మని అన్నారు. రోడ్ల వెడల్పు కార్యక్రమంలో నష్టపోయిన బాధితులకు నష్టపరిహారం అందజేస్తామని ప్రకటించారు. కబ్జా చేసిన భూములను కూడా అందజేస్తామని తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 సీట్లలో కాంగ్రెస్ గెలుపొందడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. తనను ఆశీర్వాదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆకాంక్షించారు. 15 వ వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ బిఆర్ఎస్ కు రాజీనామా చేసి దామోదర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి, చకిలం రాజేశ్వరరావు, పెద్దిరెడ్డి రాజా, పట్టణ అధ్యక్షుడు ఎండీ అంజద్ అలీ, శనగాని రాంబాబు గౌడ్, నేరేళ్ల మధు గౌడ్, టిజెఎస్ రాష్ట్ర కార్యదర్శి కె,ధర్మార్జున్, వైఎస్సార్ టీపి రాష్ట్ర అధికార ప్రతినిధి పిట్ట రాంరెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ముమ్మరంగా సాగుతున్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం

**- నార్కట్ పల్లి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**- వేముల గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి**

**- ఓట్లను అభ్యర్థించిన వేముల వీరేశం**







నల్లగొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 17(తీన్మార్ న్యూస్): ముమ్మరంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం కొనసాగుతుంది. శుక్రవారం నార్కెట్‌పల్లి మండల కేంద్రంలో నిర్వహించిన శాసనసభ ఎన్నికల ప్రచారానికి ముఖ్య అతిథిగా హాజరైన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం మాట్లాడుతూ నేను కాంగ్రెస్ పార్టీలోకి రావడం ప్రధాన కారణం రాజన్న నే అని అన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ కు ఈ జిల్లాలో ఆదుకునే గుణం ఉన్నదని, కోమటిరెడ్డి బ్రదర్స్ పై మాట్లాడే అర్హత కేటీఆర్ లేదన్నారు. ఈ రాష్టంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 06 గ్యారంటీ స్కీమ్ లను ప్రతి ఒక్క లబ్ధిదారులకు అందిస్తామని, ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 సీట్లు గెలువబోతున్నామని, నవంబర్ 30 నాడు చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించవాలసిందిగా కోరారు. అనంతరం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ, నకిరేకల్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడి ఎమ్మెల్యే గా గెలిపిస్తే మోసం చేసిన వ్యక్తి ఈ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అని అన్నారు. అన్నం పెట్టే తల్లికి సున్నం పెట్టారని, నేను కాంగ్రెస్ లో రాకముందే వీరేశం కి టిక్కెట్ ఇప్పించానని, వీరేశం కి నకిరేకల్ లో టిక్కెట్ డిక్లేర్ అయిన రోజే గెలుపు కాయం అయిందని అన్నారు. కెటిఆర్ నీకు దమ్ముంటే బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించు అని సవాల్ చేశారు. ట్రాక్ గుర్తు రావడం వల్లనే ఇక్కడ ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి 2018 లో గెలిచారని అన్నారు. వీరేశం ఒక్క పులి అని తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 మందిని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అసెంబ్లీ గేట్ కూడ తాకనీయని దుస్థితి ఉన్నదని అన్నారు. నేను ఒక్కరికి సహాయం చేసే మనిషినని, వీరేశం లేకపోతే జగదీష్ రెడ్డి ఏక్కడ ఉండు అని ప్రశ్నించారు. వీరేశం రాకతో కాంగ్రెస్ పార్టీకి సూర్యపేట, తుంగతుర్తి లో మరింత బలం వచ్చిందని, కెసిఆర్ ను గద్దె దింపాలి.. వారి ఆహాకరం పోవాలని అన్నారు. వీరేశం కి పెద్ద ఎత్తున మైజారిటి ఇవ్వండి అని ఓటర్ల ను కోరారు. సోనియా గాంధీ గారు ప్రకటించిన 06 గ్యారంటీ స్కీమ్ లను ప్రతి ఒక్కరికి తెలియజేయలని కోరారు.

## గౌడ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న బైరి కాలేంధర్ గౌడ్



ఆలేరు టౌన్, నవంబర్ 17(తీన్మార్ న్యూస్): ఆలేరు పట్టణ కేంద్రంలోని దొంతిరి సోమిరెడ్డి గార్డెన్లో శుక్రవారం ఆలేర్, రాజాపేట, యాదగిరిగుట్ట మండలాల గౌడ కులస్తులకు సంబంధించిన గౌడ ఆత్మీయ సమ్మేళనానికి ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్, జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుధాగాని హరి శంకర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌడ కులస్తులకు ప్రభుత్వం ఎంతగానో కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమానికి కొలనుపాక గౌడ సంఘం మాజీ అధ్యక్షుడు బైరి కాలేందర్ గౌడ్ పాల్గొని మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.

## బిర్లా ఐలయ్య గెలుపు కోరుతూ ప్రచారం నిర్వహించిన విజయలక్ష్మి



ఆలేరు టౌన్, నవంబర్ 17(తీన్మార్ న్యూస్): ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బిర్లా ఐలయ్య గెలుపు కోరుతూ శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ నాయకురాలు గడ్డం విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హస్తం గుర్తుకు ఓటు వేసి ఐలయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సమంత రెడ్డి, చాగంటి కృష్ణ, లావణ్య, గంగుల అశ్విని, మాటూరి నరసింహులు, కస్తూరి, యాట రాము, యాట వాణి, రేణుక, సాయి కిరణ్, లత, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు తీర్చే నాథుడే కరువు

**- జోరుగా కొనసాగుతున్న కమ్యూనిస్టుల ప్రచారం**

**ప్రజల సమస్యలే.. లక్ష్యంగా ముందుకు**

**బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాల పాలనను విసుక్కుంటున్న ప్రజలు**

**- మీడియా సమావేశంలో సిపిఎం అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు**





రామన్నపేట, నవంబర్ 17(తీన్మార్ న్యూస్): ప్రజల సమస్యలు తీర్చే నాథుడే కరువయ్యారని, ప్రజల సమస్యలే లక్ష్యంగా పెట్టుకొని కమ్యూనిస్టుల ప్రచారం ముందుకు సాగుతుందని, నకిరేకల్ నియోజకవర్గ సిపిఎం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు అన్నారు. శుక్రవారం రామన్నపేట మండలం, బోగారం గ్రామంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బిఅర్ఎస్, ఇంతకు ముందు కాంగ్రెస్ పాలన చూసి ప్రజలు విసుకు చెందారని అన్నారు. దళిత, బీసీ కాలనీలు 1970-80 మధ్యకాలంలోనే ఇళ్ల నిర్మాణం జరిగిందని, మరల ఏర్పాటు చేసి ఇప్పుడు కొత్తగా కాలనీలు చేసింది ఏమీ లేదని, ఎస్ఎల్బిసి ప్రాజెక్టును మధ్యలోనే వదిలేశారని, అక్కడ కూర్చుని పూర్తి చేస్తానని, చెప్పి ఎక్కడ చేసిన గొంగడి అక్కడే ఉన్నట్టుగా ఇప్పుడు ఉన్నదనీ, మూసి ప్రాజెక్టు ఎనిమిది టీఎంసీల నీరు ఉండే విధంగా ప్రక్షాళన చేస్తానని చెప్పి కేవలం రెండు టీఎంసీ నీరు ఉండేటట్లునే ప్రస్తుతం ఉందని, దాన్ని పూటిక తీసిన దాఖలు లేవని అన్నారు. నకిరేకల్ మరియు పాత నియోజకవర్గ కేంద్రమైన రామన్నపేట ఏరియా హాస్పిటల్ 100 పడకలు చేస్తానని చెప్పి 50 పడకలకే పరిమితం చేశారని మార్పు చేసే అవసరం ఉన్నదని అన్నారు. మేనిఫెస్టో ఎన్నికల ప్రచారంలో తప్ప అమలు చేసే సమయంలో గుర్తుకురావన్నారు. ప్రజల తరపున చట్టసభల్లో నర్రా రాఘవరెడ్డి నకిరేకల్ గడ్డ మీద గెలిచిన వ్యక్తి మాత్రమే ప్రజల సమస్యల మీద చట్టసభల్లో మాట్లాడారు. అలాంటి వ్యక్తులకు మాత్రమే ఎన్నికల్లో గెలిపించి చట్టసభలకు పంపించాలని అన్నారు.

ప్రజలకి ప్రభుత్వం మీద నమ్మకం పోయిందన్నారు. హామీలు ఇవ్వడం తప్ప నెరవేర్చేది లేదని, పథకాలు ఏమిచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. మండలంలో ఎక్కడో ఒక గ్రామంలో తప్ప మిగిలిన గ్రామాల వారికి దళిత బంధు వర్తించిందా అని ప్రశ్నించారు. పింఛన్లు, తదితర పథకాలు, రేషన్ కార్డులు ఏవి ఇవ్వకుండా ప్రజలను మభ్యపెడు తున్నారని అన్నారు. రుణమాఫీ చేస్తానని చెప్పి పూర్తిస్థాయిలో చేయకపోవడం వల్ల ఇంకా మాఫీ కాని వాళ్ళు 30% మంది ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాలలో అసమతి ఉన్నదని, ఎన్నికల్లో మద్యం, డబ్బు తోనే గెలవాలని ప్రయత్నం చేస్తున్నారని, చట్టసభలలో కనీసం సమస్యలపై చర్చించే ఎమ్మెల్యేలు కరువయ్యారని అన్నారు. రామన్నపేట ప్రాంతంలో ధర్మారెడ్డి పల్లి కాలువ, పిలాయిపల్లి కాలువ పనులు కమ్యూనిస్టులు చేసిన పోరాటం వల్లే ముందుకు సాగిందని అన్నారు. ఈ కాల్వల నిర్మాణం కోసం భూములను కోల్పోయిన రైతులకు చాలా మందికి ఇప్పటి వరకు వారికి రావలసిన నష్టపరిహారం అందలేదని వారు ఇంకా కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. రామన్నపేట ఏరియా హాస్పిటల్ లో 22 మంది డాక్టర్లు ఉండాలి సరైన సిబ్బంది లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు ఆ సమస్యను పరిష్కరించి దిశగా ప్రభుత్వం విఫలమైందని అన్నారు మంత్రి శంకుస్థాపన చేశారు తప్ప ఇప్పటివరకు పనులు చేసిన దాఖలు లేవని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, మల్లం మహేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి, బలుగూరి అంజయ్య, బోయిని ఆనంద్, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, ఎంపీటీసీలు బడుగు రమేష్, ఎర్రోళ్ల లక్ష్మమ్మ, సర్పంచ్ జల్లల లక్ష్మమ్మ, సింగల్ విండో వైస్ చైర్మన్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి, మండల నాయకులు కందుల హనుమంతు, కల్లూరి నగేష్, గాదె నరేందర్, మేడి గణేష్, ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటి సభ్యురాలు మెడబోయిన మమత, గొరిగే సోములు, మెడబోయిన శీను, వేముల సైదులు, బావండ్లపల్లి బాలరాజు, భోగ సహదేవ్, మెట్టు శ్రవణ్, కూనూరు దాసు, కూనూరు మల్లేశం, మెట్టు సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నేడు రాఘవపురానికి ప్రభుత్వ విప్ సునీత రాక

**- బిఆర్ఎస్ యువ నాయకులు పరిదే సంతోష్**



ఆలేరు టౌన్, నవంబర్ 17(తీన్మార్ న్యూస్): ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి శనివారం మండలంలోని రాఘవపురం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నట్లు బిఆర్ఎన్ యువ నాయకులు పరిదే సంతోష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# కేతెపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రోడ్ షో

**- ముఖ్య అతిథులుగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**- హస్తం గుర్తుకు ఓటు వేయాలని సూచన**

**- భారీగా తరలి వచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**






నల్లగొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 17(తీన్మార్ న్యూస్): కేతేపల్లి మండల కేంద్రంలో శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన రోడ్డు షో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్దలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరైనారు. నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం మాట్లాడుతూ ఈ జిల్లా ప్రజాల ఆశాకిరణం మన రాజన్న అని, రాజన్న రాకతో బిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 సీట్లు ఓటమి కాయం అని, కోమటిరెడ్డి బ్రదర్స్ త్యాగమే మనకు తెలంగాణ రాష్ట్రం వచ్చింది. నవంబర్ 30 నాడు జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించవాలసిందిగా కోరారు. అనంతరం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నల్గొండ లో డోక లేని సీట్ నకిరేకల్, డిసెంబర్ 03 నాడు ఎన్నికల ఫలితాలో 119 నియోజకవర్గంలో మెదటగా గెలిచేది నకిరేకల్ నియోజకవర్గమే అని, కాంగ్రెస్ పార్టీ నాయకులు కష్టాపడి గెలిపిస్తే 20 కోట్లు అమ్ముడుపోయారని, ఈ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగయ్య అని అన్నారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలు రెండు ఒక్కటే, తెలంగాణ లో కుటుంబ పాలన నుంచి విముక్తి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరానని, ఈ 15 రోజులు మీరు కష్టపడండి వచ్చే 05 సంవత్సరాలో మీకు సేవ చేస్తామని, కెసిఆర్ చెప్పే మాయ మాటలకు ఏవరు మోసపోకండి అని సూచించారు. తెలంగాణ లో వీరేశం అంటే తెలియని వ్యక్తి ఉండరని, నల్గొండ జిల్లాలో అత్యధికంగా మైజారిటి తో గెలువబోతున్నాడని అన్నారు. 80 నుండి 90 స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందని, సోనియా గాంధీ ప్రకటించిన 06 గ్యారంటీ స్కీమ్ లను ప్రతి ఒక్కరికి తెలియజేయాలని, నవంబర్ 30 నాడు జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించవాలసిందిగా నాయకులకి, కార్యకర్తలకు, అభిమానులకి సూచించారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి పర్వదినం



నేరేడుచర్ల, నవంబర్ 17(తీన్మార్ న్యూస్): నాగుల చవితి పర్వదిన వేడుకలను శుక్రవారం నాడు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వేకువజాము నుంచే అధిక సంఖ్యలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి కుటుంబ సభ్యులతో నాగులపుట్ట వద్దకు తరలివచ్చారు. పుట్టలో పాలు పోసి పూజలు నిర్వహిస్తున్నారు. నేరేడుచర్ల మండల పరిధిలోని భూర్గుల తండా గ్రామపంచాయతీ పరిధిలోని శ్రిబృగు మాలికసోమప్ప సోమేశ్వర ఆలయం మరియు పట్టణంలోని శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర ఆలయంలో శుక్రవారం నాడు నాగులచవితి సందర్భంగా పెద్ద సంఖ్యలో మహిళలు హాజరై నాగుపాము పుట్టకు భక్తి శ్రద్ధలతో సాంప్రదాయ బద్ధంగా పాలు, కోడిగుడ్లు, పూలు పెట్టి పూజలు నిర్వహించారు. తెల్లవారు జాము నుండి మహిళలు ఉపవాస దీక్షతో మొక్కుబడులు చెల్లించి పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని శివాలయాలు, పుట్టల వద్దకు వెళ్ళి మొక్కులు తీర్చుకున్నారు.

## ప్రాథమిక వైద్యం.. బస్తీ దవాఖానాలతో పరిపుష్టం

సిద్దిపేట:ప్రభుత్వ ఆసుపత్రుల సేవలు.. విస్తృతం అవుతున్నాయి. రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు చొరవతో సిద్దిపేటకు ఐదు బస్తీ దవాఖానాలు మంజూరవగా మూడు అందుబాటులోకి వచ్చాయి. ఇందిరమ్మ కాలనీలో నిర్మించిన మరోటి ప్రారంభానికి సిద్ధమైంది. నేడు మంత్రి ప్రారంభించ నున్నారు. జిల్లా కేంద్రంలో కేసీఆర్ నగర్, కాళ్లకుంట కాలనీ, భరోసా కేంద్రం కింద అంతస్తులో ఒకటి చొప్పున బస్తీ దవాఖానా అందుబాటులోకి వచ్చింది. ఆయా చోట్ల సగటున రోజుకు 300 మంది సేవలు వినియోగించుకుం టున్నారు. ప్రసుత్తం ఇందిరమ్మ అందనున్నాయి. ఒకరు చొప్పున వైద్యుడు, స్టాఫ్‌నర్సు, అటెండర్‌ను కేటాయించారు. వైద్యుడు, స్టాఫ్‌నర్సుతో పాటు ఔషధ, ల్యాబ్ గదులు తీర్చిదిద్దారు. నిత్యం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగనుంది.

# అరకొర ఆదాయం.. అప్పులే ఆధారం!

ఆదిలాబాద్ :తెలంగాణ 5వ స్థానంలో ఉంది. రాష్ట్రంలో ఒక్కో రైతు కుటుంబంపై రూ.1,52,113 అప్పు ఉన్నట్లు కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు శాఖ విడుదల చేసిన ఓ నివేదికలో వెల్లడైంది. సాగు కోసం ప్రభుత్వం ఏటా వానాకాలం, యాసంగి సీజన్లలో పెట్టుబడి సాయం అందిస్తున్నా.. వ్యవసాయరంగానికి పెట్టుబడుల కొరత తీవ్రంగా ఉంది. వారి అవసరాలకు తగ్గట్టుగా బ్యాంకులు పంట రుణాలు ఇవ్వకపోవడంతో.. ప్రైవేటు వ్యాపారులే దిక్కవుతున్నారు. భారీ మొత్తంలో వడ్డీ రూపంలో చెల్లిస్తుండటంతో అప్పు భారం పెరిగింది. ఏటా సాగు ఖర్చులు పెరుగుతున్నాయి. మద్దతు ధరల కంటే మార్కెట్లో ధరలున్నా.. లాభాలు రావడం లేదు. వ్యవసాయ రంగంపై ఆధారపడ్డ రైతులు ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోతే ఆదుకునేందుకు వీలుగా సరైన పథకాలు లేవు. పంట బీమా పథకం అమలు చేయాలి. నీటి సౌకర్యాన్ని మెరుగుపర్చడంతో పాటు, పంటలకు గిట్టుబాటు ధర లభిస్తేనే.. అన్నదాతలు ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంది.

ఉమ్మడి జిల్లాలో 5.79 లక్షలమంది రైతులు 16.93 లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారు. ప్రధానంగా పత్తి పంటను 11లక్షల ఎకరాల్లో పండిస్తున్నారు. ఎరువులు, కూలీలు, పురుగుమందుల ధరలు పెరిగిపోవడంతో పెట్టుబడి ఎక్కువవుతోంది.

ఉమ్మడి జిల్లాలో ఒక్కో రైతుపై రూ.2.30లక్షల అప్పు భారం ఉందని రైతుస్వరాజ్య వేదిక సర్వేలో వెల్లడైంది. కౌలు రైతులపై ఈ భారం మరింత అధికంగా ఉంది. వారు రూ.2.50లక్షలు అప్పు చేయాల్సి వస్తోంది. రైతుల అవసరాల మేరకు రుణ ప్రణాళిక ఉండటం లేదు. ఈ ప్రణాళికను భారీగా పెంచుతున్నా.. రుణాలు ఇవ్వడం లేదు. జిల్లాలో రూ.7112.30 కోట్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి.

# గడప గడపలో సమస్యల ఏకరవు

బుచ్చెయ్యపేట : గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీకు ప్రజలు సమస్యలు ఏకరవు పెట్టారు. లోపూడి, ఎల్.సింగవరం పంచాయతీల్లో చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కె.ధర్మశ్రీ ఇంటింటికెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. లోపూడిలో కోతులు పట్టివేత కార్యక్రమం అసంపూర్తిగా నిలిచిపోవడంపై రైతులు అసంతృప్తి వ్యక్తంచేశారు. కోతులు వలన పంటలు కోల్పోతున్నందున వాటిని పూర్తిగా పట్టివేసేలా చర్యలు తీసుకోవాలని బండి రాజారావు, బాబూరావు, చిట్టిబాబు, సాయం రమేష్ తదితరులు కోరారు. స్థానిక ఎస్సీకాలనీలో కమ్యూనిటీ హాలు, ఎల్.సింగవరంలో కమ్యూనిటీ హాలు, జంగాల వీధిలో నీటిఎద్దడి నివారణకు చేతి బోరు మంజూరు చేయాలని ఆయా ప్రాంతాల వారు కోరారు. స్థానిక ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో పశువులు లోపలకు వస్తున్నాయని, చిన్న పిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నందున ప్రహరీగోడ నిర్మించాలని, చేతి బోరు మంజూరు చేయాలని గ్రామస్థులు కోరారు. నిబంధనల పేరుతో పింఛన్ రద్దు చేయడంతో బతుకు భారంగా మారిందిన వేపాడ దేముడమ్మ కంటతడి పెట్టింది. పింఛన్ మంజూరు చేసి ఆదుకోవాలని కోరింది. హౌసింగ్ ఇళ్లు మంజూరు చేయాలని కె.రామయ్యమ్మ కోరింది. బీఎన్ రోడ్డు గోతులమయంగా మారడంతో ప్రయాణం నరకంగా మారిందని వేపాడ



కుమారి ఆవేదన వ్యక్తం చేసింది. తనకు గతంలో మంజూరు చేసిన త్రిచక్ర సైకిల్ పూర్తిగా పాడవడంతో కొత్త త్రిచక్ర మోటారు వాహనం మంజూరు చేయించాలని దివ్యాంగురాలు రేణం రామలక్ష్మి కోరింది. లోపూడి, ఎల్.సింగవరంలో రూ.5 లక్షలు చొప్పున కమ్యూనిటీ హాలు నిర్మాణం, ఎల్.సింగవరంలో పాఠశాలకు ప్రహరీగోడ, చేతి బోరు, జంగాల వీధిలో చేతి బోరు మంజూరు చేస్తున్నట్టు ఎమ్మెల్యే కె.ధర్మశ్రీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు దొండా రాంబాబు, విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, బంగారుమెట్ట పీఏసీఎస్ చైర్‌పర్సన్ సాయం రమేష్, వ్యవసాయ శాఖ జిల్లా బోర్డు డైరెక్టర్ గుడాల అనంద్, సర్పంచ్ వేపాడ మనిషా, ఎంపీడీఓ సువర్ణరాజు, ఏపీఓ మురళీ, హౌసింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈలు గోపినాథ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో గౌడన్నల నిరాహార దీక్ష....





- ఫిబ్రవరిలో దీక్ష....రంగం సిద్ధం....
- సర్దార్ పాపన్న సేనా జాతీయ యువజన అధ్యక్షులు పరిటాల రవి కుమార్ గౌడ్
- సినీ నటుడు సుమన్ ను కలసి ఆహ్వానించిన పరిటాల
- హాజరైన జాతీయ అధ్యక్షులు పంజాల జైహింద్ గౌడ్

హైదరాబాద్ బ్యూరో చీఫ్(తీన్మార్ న్యూస్): గౌడ హక్కుల సాధనకై, సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి నెలలో చేపట్టే నిరాహార దీక్ష ఖరారైంది. ఈ దీక్షకి కావలసిన ఏర్పాట్లు, రంగం సిద్ధం చేసినట్టు సర్దార్ పాపన్న సేనా యువజన విభాగం జాతీయ అధ్యక్షులు పరిటాల రవి కుమార్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఫిబ్రవరిలో జరిగే ఈ దీక్ష కార్యక్రమానికి శుక్రవారం సినీ నటుడు సుమన్ ను కలసి ఆహ్వానించారు. ఈ కలయిక జాతీయ అధ్యక్షులు పంజాల జైహింద్ గౌడ్‌లు కలిసి చేసే కార్యక్రమానికి సంబంధించి పలు రకాల అంశాలపై చర్చ జరిపినట్లు తెలిపారు.

ఈ దీక్ష ముఖ్య ఉద్దేశ్యం గౌడ కులస్తులు ఎదుర్కొనే సమస్యలు, రిజర్వేషన్‌లు, హక్కుల సాధనకై పోరాటమే లక్ష్యంగా ఈ నిరాహార దీక్ష చేపడుతున్నట్లు, ఈ భారీ కార్యక్రమానికి వివిధ రాష్ట్రాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీ లు, హాజరవుతున్నట్లు, ఢిల్లీలో జరిగే నిరాహార దీక్షకు 29రాష్ట్రాల నలుమూలల నుండి లక్షలాది మంది తరలి వచ్చి విజయవంతం చేయాలని తెలిపారు.

# స్వప్రయోజనాలకు స్వస్తి పలికేదెప్పుడో



సూర్యాపేట కలెక్టరేట్, న్యూస్‌టుడే: పంచాయతీ ట్రాక్టర్లను ప్రజాప్రతినిధులు సొంతానికి వాడుకుంటూ ఇంధన ఖర్చును ప్రభుత్వ ఖాతాలో వేస్తున్నారు. దీంతో ఇటు ప్రభుత్వ నిధులు దుర్వినియోగంతోపాటు అటు ట్రాక్టర్ త్వరగా మరమ్మతులకు గురయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో పంచాయతీ ట్రాక్టర్లకు జీపీఎస్ విధానాన్ని అమలులోకి తీసుకొచ్చారు. ప్రతి ట్రాక్టర్‌కు జీపీఎస్‌ను అమర్చి ఎప్పటికప్పుడు దాని వివరాలు తెలుసుకుంటున్నారు. కానీ సూర్యాపేట జిల్లాలో నేటికీ ఈ విధానం అమలులోకి రాకపోవడంతో సొంతానికి పంచాయతీ ట్రాక్టర్ల వినియోగం పెరిగింది. జీపీఎస్ విధానాన్ని అందుబాటులో తీసుకొస్తే పంచాయతీ నిధులపై కొంత భారాన్ని తగ్గించే అవకాశం ఉంటుంది. అధికారులు స్పందించి జీపీఎస్ విధానాన్ని అమలులోకి తీసుకురావాలని కోరుతున్నారు. జిల్లాలో 475 గ్రామ పంచాయతీలకు ట్రాక్టర్లు, ట్యాంకర్లు, ట్రాలీలు ఉన్నాయి. వీటిని కేవలం గ్రామ పంచాయతీ పనులకు మాత్రమే వినియోగించాల్సి ఉంది. గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దే క్రమంలో చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించేందుకు ట్రాక్టర్లను కొనుగోలు చేశారు. ప్రతి రోజు చెత్త సేకరణకు, మొక్కలు నీరు పోసేందుకు వీటిని వాడుకోవాల్సి ఉంది. కానీ అందుకు విరుద్ధంగా కొన్ని గ్రామ పంచాయతీల్లో ప్రజాప్రతినిధులు సొంత వ్యవసాయ,

తదితర పనులకు వాడుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 50 పంచాయతీల్లో ట్రాక్టర్లను సొంతానికి వినియోగించుకుంటున్నట్లు అధికారుల విచారణలో వెల్లడైంది. కానీ క్షేత్రస్థాయిలో వారిపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. పంచాయతీ ట్రాక్టర్లకు జీపీఎస్ పరికరాలు అమర్చడం ద్వారా పారదర్శకత పెరుగుతుంది. ఇంధనం కోసం ఎన్ని డబ్బులు వెచ్చిస్తున్నారో గ్రామ పౌరులకు తెలుస్తుంది. చెత్త సేకరణ కోసం ఎన్ని కిలో మీటర్లు తిరిగింది. మొక్కలకు నీరు పోయడానికి ఎంత దూరం వెళ్లింది.. వంటి వివరాలు తెలుస్తాయి. పరికరం పొందుపరిచిన డేటా మూడు నెలల వరకు అందుబాటులో ఉంటుంది. ఎవరైనా సొంతానికి వినియోగిస్తే వెంటనే తెలుస్తుంది. గ్రామ సభలో ప్రజలు నిలదీసే అవకాశం ఉంటుంది. అక్రమార్కులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవడానికి వీలుంటుంది.

# ఏజెన్సీలో పంటలే పంటలు

ఉట్నూర్ : ఏజెన్సీలో నీటి ప్రాజెక్టులు తక్కువ. దీనికితోడు బీడు భూములు. సాగునీటి సౌకర్యం సరిగా లేక కేవలం వర్షాధార పంటలే సాగు చేస్తుండేవారు. దిగుబడులు కూడా అంతంతమాత్రంగానే వస్తుండడంతో రైతులు కూడా నష్టపోయిన సందర్భాలు ఉండేవి. అయితే తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత వ్యవసాయ రంగం పండుగలా సాగుతున్నది. గత యాసంగిలో కురిసిన భారీ వర్షాలతో భూగర్భ జలాలు పెరిగాయి. దీంతో బావులు, చెరువుల్లోకి పుష్కలంగా నీళ్లు చేరాయి. దీనికితోడూ రైతులకు ఉచితంగా 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తుండడంతో సాగు నీటికి ఇబ్బందిలేకుం డా అయ్యింది. దీంతో గతంలో కంటే ఈ యా సంగిలో పంటల సాగు విస్తీర్ణం పెరిగింది. మండలంలోని దంతన్‌పెల్లి, కొత్తగూడెం, చింగూడ, క ల్లూర్‌గూడ, శ్యాంపూర్, నాగాపూర్, హస్నాపూర్, చాందూరి, పులిమడుగు, సాలేవాడ, ఉమ్రి, కుమ్మరితండా గ్రామాల్లో శనగ, గోధుమ, మక్కజొన్న, జొన్న , వీటితో పాటు ఆకుకూరలు, కూరగాయలు టమాట, వంకాయ, గోబీ తదితర పం టలు పండిస్తున్నారు. వానకాలంలో వేసిన సో యా, పత్తి పంటలు కాలం ముగియగానే వాటిని తొలగించి యాసంగి పంటలు సాగుచేశారు. యాసంగిలో కురిసిన వర్షాలతో భూగర్భ జలాలు పెరిగాయి. దీంతో శ్యాంపూర్, పులిమడుగు, సా కెర, సాలెవాడ, నాగాపూర్, హస్నాపూర్, చాం దూరి, ఉట్నూర్, దంతన్‌పెల్లి తదితర గ్రామాల్లోని బావులు నిండుగా ఉండగా, బోర్లనుంచి పుష్కలంగా నీళ్లు వస్తున్నా యి. దీంతో సాగునీటికి ఇ బ్బంది లేకుండా అయ్యింది. అంతేగాకుండా చెరువుల కింద ఆరుతడి పంటలైన గోధుమ, మక్కజొన్న, జొన్న, శనగ పంటల విస్తీర్ణం పెరిగింది. వీటితో పాటు ఆకుకూరలు, కూరగాయలు కూడా పండిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వం నిరంతర విద్యుత్



సరఫరా చేస్తుండడంతో బోరుబావుల కింద పంటలతో పా టు మక్కజొన్న, జొ న్న, శనిగ, వేరు శనిగ, గోధుమ, కూ రగాయ లు, ఆకుకూరలు తదితర ఆ రుతడి పంటలను సాగు చేస్తున్నా రు. నిరంతర విద్యుత్ సరఫరాతో నాడు బీళ్లుగా ఉన్న భూములు ప్రస్తు తం పచ్చదనంతో కళకళలాడుతున్నా యని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాకు మూడెకరాల భూమి ఉంది. గతంలో కరెంట్ సమస్య తీవ్రంగా ఉండేది. దీంతో అంతంతమాత్రంగానే సాగు చేసేవాడిని. అయితే తెలంగాణ ప్రభుత్వం వచ్చినంకా 24 గంటల పాటు నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నది. ఇప్పుడు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా ఆకుకూరలు, కూరగాయల పంటలు పండిస్తున్నాను. గతంలో వర్షాధార పత్తి, సోయా పంటలే పండేవి. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత కరెంట్ కష్టా లు లేవు. దీంతో పాటు బోరు, బావుల్లో సరిపడా నీరు ఉంది. ఇప్పుడు రెండెకరాల్లో సోయాతో పాటు కూరగాయలు పండిస్తున్నాను. సీఎం సకాలంలో విత్తనాలు కొరత లేకుండా అందించడం ఆనందంగా ఉన్నాం.

# అందని రైతుబంధు డబ్బులు

జడ్చర్ల :యూబీఐ, ఆంధ్రా బ్యాంకుల విలీనం తర్వాత ఐఎఫ్ఎస్సీ కోడ్‌లు మారటంతో కొన్నిచోట్ల సాంకేతిక సమస్యలు తలెత్తి ఇబ్బందులు పడాల్సి వస్తోంది. జడ్చర్లలో ఇదే జరిగింది. రబీ సాగుకు అందాల్సిన రైతుబంధు సాయం ఖాతాల్లో జమ కాక రైతులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. జడ్చర్ల ప్రాంతంలో వందలాది మంది రైతులు రెండు వారాలుగా ఇటు అధికారులు, అటు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. జడ్చర్లలోని ఆంధ్రా బ్యాంకు శాఖ.. స్థానిక యూనియన్ బ్యాంకు శాఖలో కలిపేశారు. యూనియన్ బ్యాంకు(యూబీఐ)లో ఎక్కువ ఖాతాలు ఉండటంతో రెండు బ్రాంచీలుగా మార్చారు. దీంతో ఇదివరకు ఆంధ్రాబ్యాంకులో ఉన్న రైతుల ఖాతాల ఐఎఫ్ఎస్సీ కోడ్ తదితరాలు మారాయి. రైతుబంధు సాయం రైతుల ఖాతాల్లో జమ కావాలంటే వ్యవసాయ శాఖ అధికారులు వారి వివరాలతో ప్రభుత్వానికి ప్రతిపాదించాల్సి ఉంటుంది. కోడ్ మారిన విషయం గుర్తించిక వ్యవసాయ శాఖ అధికారులు పాత వివరాలనే పంపారు. ప్రభుత్వం డిసెంబరు 27 నుంచే రైతుబంధు డబ్బులు అన్నదాతల ఖాతాల్లో జమ చేసినా చాలా మందికి రాలేదు. ఈ బ్యాంకు పరిధిలోని జడ్చర్ల, మిడ్జిల్ మండలాల్లోని కోడ్గల్, అల్వాన్‌పల్లి, నసురుల్లాబాద్, గొల్లపల్లి, కంచనపల్లి, బైరంపల్లి గ్రామాలకు చెందిన సుమారు 2వేల మంది రైతులకు ఒక్కో ఎకరానికి రూ. 5వేల చొప్పున భారీ మొత్తంలో సాయం అందాల్సి ఉంది. ఇందుకు రాష్ట్రస్థాయిలో చర్యలు చేపడితే తప్ప రైతులకు రైతుబంధు సాయం అందని పరిస్థితి నెలకొంది. యూబీఐ జడ్చర్ల శాఖ మేనేజర్ ఈశ్వర్‌ను 'న్యూస్‌టుడే' సంప్రదించగా తమ శాఖ కోడ్ మారిన విషయం అందరికీ చెప్పామని, వ్యవసాయ శాఖ అధికారులు పాత కోడ్‌తో ప్రతిపాదనలు పంపించడంతో రైతుల ఖాతాల్లో డబ్బులు పడలేదని తెలిపారు.





పొరపాటును వ్యవసాయ శాఖనే సరిచేయాల్సి ఉంటుందన్నారు. జడ్చర్ల మండల వ్యవసాధికారి గోపీనాథ్‌ను వివరణ కోరగా కోడ్ మారిన విషయం తెలియదని, రైతులు డబ్బులు రాలేదని చెప్పటంతో సమస్య తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. రైతుల ఖాతాల్లో జమ కాకుండా తిరిగి వెళ్లిన డబ్బులు మళ్లీ రావాలంటే వ్యవసాయ శాఖ కమిషనరేట్ స్థాయిలో నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి రాష్ట్ర ఉన్నతాధికారులతో మాట్లాడారని, త్వరలో డబ్బులు వస్తాయని పేర్కొన్నారు. ఈసారి సాగుకు అప్పు చేయాల్సిందే..

: అధికారుల పొరపాటు వల్ల నాకు నాలుగు ఎకరాలకు రావాల్సిన రైతుబంధు డబ్బులు రూ. 20వేలు అందలేదు. అధికారుల వద్దకు వెళ్లి పరిస్థితిని వివరించాం. సరిచేశామని చెబుతున్నా డబ్బులు ఖాతాల్లో ఎప్పుడు పడతాయో తెలియదు. ఈసారి పంటల సాగుకు అప్పులు చేయాల్సిందే. అధికారులు చెప్పాలి కదా? : బ్యాంకు ఐఎఫ్ఎస్సీ కోడ్ మారిందని రైతులకు తెలియదు కదా.. ఈ విషయం బ్యాంకు అధికారులు, వ్యవసాయాధికారులే చెప్పాలి. రోజూ వందలాది మంది రైతుబంధు డబ్బులు రాలేదని అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. డబ్బులు రాక నాకు కూడా ఇబ్బంది అవుతోంది.

# మొదటి ప్యాకేజీ కోసం రెండోది ఆపేశారు..?

## పులివెందుల హైవే టెండర్లలో అంతా రహస్యమే!

అమరావతి: ఏదైనా రహదారి పనుల్లో ఓ ప్యాకేజీలో సమస్య ఉంటే.. తర్వాత ప్యాకేజీని యథావిధిగా కొనసాగిస్తారు. వైయస్ఆర్ జిల్లాలోని పులివెందుల మీదుగా వెళ్లే ఓ హైవే విషయంలో మొదటి ప్యాకేజీ పనులను అధికార పార్టీనేతలు ఎక్కువ అంచనాలతో దక్కించుకోవాలని చూశారనే ఫిర్యాదులపై విచారణ సాగుతోంది. తర్వాత ప్యాకేజీలో ఫిర్యాదులు లేకపోయినా దాన్ని తెరవకుండా కాలయాపన చేయడం గుత్తేదారుల్లో చర్చనీయాంశమైంది. మొదటి ప్యాకేజీ టెండరు దక్కించుకోవాలనుకుంటున్న అధికార పార్టీ నేతలకు మేలు చేసేందుకే రెండో ప్యాకేజీ తెరవడంలేదనే విమర్శలొస్తున్నాయి. వైయస్ఆర్ జిల్లాలోని ముద్దనూరు నుంచి పులివెందుల, బి.కొత్తపల్లి, శ్రీసత్యసాయి జిల్లాలోని గోరంట్ల మీదుగా హిందూపురం వరకు జాతీయ రహదారి 716-జిని 4 వరుసలుగా విస్తరిస్తున్నారు. ముద్దనూరు నుంచి పులివెందుల మీదుగా బి.కొత్తపల్లి వరకు 56 కి.మీ. విస్తరణకు రూ.891.44 కోట్ల అంచనా వ్యయంతో మొదటి ప్యాకేజీగా, బి.కొత్తపల్లి-గోరంట్ల మధ్య 54 కి.మీ. విస్తరణకు రూ.650.59 కోట్ల అంచనా వ్యయంతో రెండో ప్యాకేజీగా టెండర్లు పిలిచారు. మొదటి ప్యాకేజీలో రూ.200 కోట్లు అదనంగా అంచనాలు పెంచారని, ఇతరులను బిడ్లు వేయకుండా ఒత్తిళ్లు చేశారని రహదారి రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ(మోర్త్)కు ఫిర్యాదులందాయి.



దీంతో 3 నెలలుగా బిడ్లు తెరవకుండా, మోర్త్ విజిలెన్స్ విభాగం విచారణ జరుపుతోంది. ఇందులో 7 సంస్థలు అర్హతలు సాధించినట్లు ప్రకటించారు. సాంకేతిక బిడ్లుతెరిచినఒకటి, రెండు వారాల్లోనే ధరల బిడ్లు తెరిచి, అంచనా కంటే తక్కువ మొత్తానికి కోట్‌చేసిన గుత్తేదారు సంస్థకు పనులు అప్పగిస్తారు. కానీ 3 నెలలుగా రెండో ప్యాకేజీ ధరల బిడ్లు తెరవడంలేదు. ఎప్పుడు తెరుస్తారనే సమాచారాన్ని కూడా గుత్తేదారు సంస్థలకు తెలపడంలేదు. పులివెందుల మీదుగా వెళ్లే మొదటి ప్యాకేజీపై అక్కడి అధికార పార్టీ ప్రజాప్రతినిధి, పక్క జిల్లాకు చెందిన మరో ప్రజాప్రతినిధి కలిసి కన్నేశారు. దీని అంచనాలు పెంచేలా చూశారని, బిడ్లు దాఖలయ్యే సమయంలో అర్హత ఉన్న సంస్థలకు ఫోన్లు చేసి టెండర్లు వేయొద్దని ఒత్తిళ్లు చేశారని ఆరోపణలు వచ్చాయి.

# నా నియోజకవర్గంలో కలగజేసుకుంటే సహించను

**- వైకాపా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్**


మైలవరం: మంత్రి జోగి రమేశ్ తీరుతోనే మైలవరం నియోజకవర్గ వైకాపాలో సమస్యలు వచ్చాయని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఆరోపించారు. ఇకపై అలాంటి పరిస్థితి ఉండదని.. ఈ విషయంలో సీఎం జగన్ స్పష్టత ఇచ్చారని చెప్పారు. శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను ఎవరి నియోజకవర్గంలోనూ జోక్యం చేసుకోనని.. తన నియోజకవర్గంలో ఎవరైనా కలగజేసుకుంటే మాత్రం సహించేది లేదని తేల్చిచెప్పారు. విభేదాలకు సంబంధించిన విషయాలు తన వరకు రాకముందే 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిలిపేయడం సరికాదని.. ఇకపై ఆ పనిచేసుకుంటూ ముందుకెళ్లాలని జగన్ తనకు సూచించారని కృష్ణప్రసాద్ తెలిపారు. గతంలో ముగ్గురు మంత్రులతో పనిచేస్తే ఎప్పుడూ వారితో విభేదాలు రాలేదని.. తన నియోజకవర్గంలో జోగి రమేశ్ వేలు పెట్టడంతోనే సమస్య వచ్చిందని ఆయన వ్యాఖ్యానించారు. మైలవరం నియోజకవర్గానికి సంబంధించి అధికార పార్టీ ఎమ్మెల్యే, మంత్రి మధ్య నెలకొన్న వివాదాల వ్యవహారం ముఖ్యమంత్రి జగన్ వద్దకు చేరిన విషయం తెలిసిందే. వసంత కృష్ణ ప్రసాద్, జోగి రమేశ్ మధ్య గత కొంతకాలంగా ఉన్న విభేదాలు సామాజిక మాధ్యమాల్లో పరస్పరం వ్యతిరేకంగా ప్రచారం చేయించుకునే వరకూ వెళ్లింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్‌ని ముఖ్యమంత్రి పిలిపించుకుని మాట్లాడారు. వారి మధ్య సుమారు అరగంట పాటు జరిగిన సమావేశంలో మైలవరంలో జరుగుతున్న వ్యవహారాలపై అంశాలవారీగా చర్చ జరిగినట్లు తెలిసింది. ఈ సందర్భంగా



జోగిరమేశ్‌పై వసంత కృష్ణ ప్రసాద్ ఫిర్యాదు చేసినట్లు సమాచారం. 'నేనుగా ఎప్పుడూ ఎవరినీ ఏమీ అనను. ఇప్పుడు ఈ అనుభవాలతో రాజకీయాలపై ఆసక్తి చచ్చిపోయింది' అని ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్‌ఆవేదన వ్యక్తం చేయగా..సీఎం స్పందిస్తూ..'అదేం ఉండదు. .నియోజకవర్గంపై ఫోకస్ చెయ్, "గడప గడపకు" కార్యక్రమం మొదలు పెట్టు,నియోజకవర్గం లో ఏమైనా ఇబ్బంది ఉంటే ధనుంజయరెడ్డి (ముఖ్య మంత్రి కార్యదర్శి)కి చెప్పు..అతను సమన్వయం చేస్తాడు..రాజకీయాల్లో నాతో రాబోయే 25, 30 ఏళ్లు ఉంటావు' అని హామీ ఇచ్చినట్లు చెబుతున్నారు. 'ఒకరి నియోజకవర్గంలో మరొకరు వేలు పెట్టకుండా సరిచేద్దాం' అని సీఎం హామీ ఇచ్చారని తెలిసింది.

# మురుగునీటి సమస్యకు పరిష్కారం

తిరుపతి :నగరంలోని అలిపిరి, శివజ్యోతినగర్, ఎర్రమిట్ట తదితర ప్రాంతాల నుంచి ఉత్పత్తి అయ్యే మురుగునీరు ప్రస్తుతం వినాయకసాగర్‌లో కలుస్తూ మురుగునీటి కుంటగా మార్చింది. స్మార్‌సిటీ ప్రాజెక్టుల్లో భాగంగా వినాయకసాగర్‌ను ఆధునికీకరిస్తున్న నేపథ్యంలో మురుగునీటి సమస్యను పరిష్కరించేందుకు సాగర్ ఎగువభాగంలో రూ.10 కోట్లతో 5 ఎం.ఎల్.డి సామర్థ్యంగల మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించి జనవరి తొలివారంలో ప్రారంభానికి సిద్ధమవుతున్నారు. పభుత్వ రంగ సంస్థ నీర్ (నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్) రూపొందించిన పైట్కథారిడ్ పరిజ్ఞానంతో దేశంలో తొలి 5 ఎం.ఎల్.డిల మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని తిరుపతిలో ఏర్పాటు చేశారు. ఇప్పటికే దిల్లీలో 3 ఎం.ఎల్.డి నిర్వహణ సామర్థ్య గల ప్లాంట్‌ను



విజయవంతంగా ఏర్పాటు చేసిన నీర్..తిరుపతిలో 5ఎం.ఎల్.డి సామర్థ్యం గల ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం విశేషం.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**